epaper. aksharakalam. com

అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక



సంపుటి : 19 సంచిక : 66 | 19-05-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

- ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్
- హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది.

వార్త 2లో

జడ్జి మాధవీదేవిపై తప్పుడు ప్రచారం

వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,

బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ టీ.మాధవీదేవిపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన దామోదర్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. బండి సంజయ్ కొడుకుకు బెయిల్ ఇస్తే తన భర్తకు చైర్మన్ పదవి ఇస్తారని తప్పుడు ప్రచారం చేశాడు. అసత్య ఆరోపణలు చేసిన వారిపై హైకోర్టు రిజిస్ట్రార్ బి.ఎస్. చిరంజీవి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు దామెదర్‌ను అరెస్ట్ చేశారు. ఈ దుష్ప్రచారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

గద్వాలలో పట్టుచీరల దొంగల అరెస్ట్

జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణం కిష్టారెడ్డి బంగ్లా వద్ద పట్టు చీరల దొంగల కలకలం రేపింది. ఎప్పుడూ ప్రజలతో రద్దీగా ఉండే కిష్టారెడ్డి బంగ్లా ప్రాంతంలోని ఓ పట్టు చీరల దుకాణంలోకి సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు వెళ్లి కస్టమర్ల మాదిరిగా నటించారు. సిబ్బంది కళ్లుగప్పి విలువైన పట్టు చీరలను అపహరించిన అనంతరం, వారు ముందుగానే సిద్ధం చేసుకున్న ఒక ఆటోలో అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు. గమనించిన స్థానిక వ్యాపారులు, ప్రజలు వెంటనే అప్రమత్తమై సదరు ఆటోను వెంబడించారు. కొంతదూరం వెళ్లిన తర్వాత ఆటోను అడ్డగించిన స్థానికులు అందులో ఉన్న ఆటో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఆటో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలను పట్టణ ఎస్సై-2 జహంగీర్ వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. దొంగలు ఎక్కడి వారనేది విచారిస్తున్నారు.

వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం సరికాదు

బండి సంజయ్ లక్ష్యంగా బీఆర్ఎస్ పోస్టర్లు... స్పందించిన బీజేపీ చీఫ్

బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదన్న రామచందర్ రావు

బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ

2

బండి భగీరథ్‌పై అదనపు సెక్షన్లు

మరింత పకడ్బందీగా కేసు విచారణ

పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎన్ఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

2

కెబిర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై స్టే

:కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టగా.. చెట్ల నరికివేతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది.

నిజామాబాద్‌కు పంగానామాలు

ఇచ్చిన హామీలను పట్టించుకోని రేవంత్ తలెత్తుకోలేకపోతున్న పిసిసి చీఫ్

మీడియా సమావేశంలో ఎంపి అర్వింద్ విమర్శలు

వార్త 2లో

బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

వార్త 2లో

ధాన్యం కొనుగోళ్లలో తీవ్రనిర్లక్ష్యం

వార్త 2లో

సికింద్రాబాద్ మోండాలో దారుణం

మద్యం మత్తులో స్నేహితుడి దారుణహత్య

హైదరాబాద్,

సికింద్రాబాద్ మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. మద్యం మత్తులో తలెత్తిన చిన్నపాటి వివాదం ఒకరి ప్రాణం తీసే వరకు వెళ్లింది. తనతో పాటే కూర్చొని మద్యం సేవించిన స్నేహితుడినే ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడు. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌లోని ఎన్.టి.పి.సి (ఔ÷ుఖఅ) భవనంలోని ఐదవ అంతస్తులో ఈ ఘటన చోటుచేసుకుంది. నిన్న రాత్రి నర్సింహులు అనే వ్యక్తి, అతని స్నేహితుడు కలిసి అక్కడే మద్యం సేవించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఒక విషయంలో తీవ్రమైన గొడవ మొదలైంది. మద్యం మత్తులో ఉన్న స్నేహితుడు అక్కడే ఉన్న మద్యం సీసాతో నర్సింహులుపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తలకు బలంగా గాయం కావడంతో నర్సింహులు ఘటనా స్థలంలోనే రక్తపు మడుగులో కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మోండా మార్కెట్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.

బండి భగీరథపై అదనపు సెక్షన్లు

మరింత పకడ్బందీగా కేసు విచారణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎన్ఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఒక్కోసారి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు.. పోలీసులు హైడ్రామా మధ్య సెక్షన్ 74, 75 అఫ్ బీఎన్ఎస్, సెక్షన్ 11 రెడ్ విత్ 12 అఫ్ పోక్సో యాక్ట్ 2012 మేరకు కేసులు నమోదు చేశారు. ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘటన గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవడంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం నేరుగా బాధితురాలిని కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. పోక్సో కేసు దర్యాప్తులో మహిళా అధికారులు ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితురాలి నుంచి జరిగిన ఘటనకు సంబంధించిన అంశాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే రితిరాజ్ నేరుగా బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమెతో చాలాసేపు మాట్లాడినట్టు తెలిసింది. బాధితురాలు చెప్పిన విషయాలకు పోలీసులు కేసు నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేని విషయాన్ని ఆమె గుర్తించారు. బాధితురాలు చేసిన ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6ల పరిధిలోకి వస్తాయి. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగినట్టు ఆరోపణలుంటే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని చట్టం సూచిస్తున్నది. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని గ్రహించిన డీసీపీ ఆ మేరకు కేసులో సెక్షన్లను అలర్ట్ చేయించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జోడించారు. సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే.. నిందితుడికి 20 ఏండ్లకు తగ్గకుండా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశాలున్నాయ.

కెబిర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై స్టే

సుప్రీం ఆదేశాలతో నిలిచిపోనున్న ఫ్లై ఓవర్ నిర్మాణాలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

:కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టగా.. చెట్ల నరికివేతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. సోమవారం జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ముందు ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. పర్యావరణ ప్రేమికుల తరఫున సీనియర్ కౌన్సిల్ కె. వివేక్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. చెట్ల నరికివేత వల్ల వస్తున్న పర్యావరణ నష్టాన్ని వివరించి, ప్రభుత్వ నిర్మాణ పనులపై స్టే విధించాలని కోర్టును కోరారు. దీంతో చెట్ల నరికివేతపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు స్టే ఆదేశాలతో ఎస్ఆర్‌డీపీ పనులు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. ప్రధానంగా కేబీఆర్ జంక్షన్ పరిసరాల్లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి భారీ ఆటంకం ఏర్పడింది.

నిజామాబాద్‌కు పంగానామాలు

ఇచ్చిన హామీలను పట్టించుకోని రేవంత్

తలెత్తుకోలేకపోతున్న పిసిసి చీఫ్

మీడియా సమావేశంలో ఎంపి అర్వింద్ విమర్శలు

నిజామాబాద్, అక్షరకలం ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారని స్థానిక ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ హామీలు ఏమయ్యయాని అన్నారు. ఈ హామీలు నెరవేర్చకపోవడంతో పిసిసి చీఫ్ తలెత్తుకోలేక పోతున్నారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకే జిల్లాకు మొండిచేయి చూపించారని విమర్శించారు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఈ జిల్లాలో టీపీసీసీ చీప్ మహేష్ కుమార్ గౌడ్ తిరుగుతున్నారని ప్రశ్నించారు. నిజామాబాద్‌కు అవుటర్ రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందూరు ప్రజలను మోసం చేస్తే వారే బుద్ధి చెబుతారన్నారు. దేవుళ్లను మోసం చేసిన వాడికి ప్రజలను మోసం చేయటం లెక్క కాదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావని కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు నిజామాబాద్ నగరంలో 25 శాతం డ్రైనేజీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. రూ.162 కోట్లకు గాను కేవలం రూ. 10 కోట్ల నిధులు మాత్రమే యుడిసికి ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. 2039 వరకు రాహుల్ ప్రధాని కారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అంటే రాహుల్ ఇక ప్రధాని కాలేరని తెలంగాణ సీఎం చెప్పారు. తద్వారా ఇంకో పదేళ్లు దేశంలో బీజేపీ ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బదులు కోమటిరెడ్డి లాంటి జెన్యూన్ పర్సన్‌ని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పట్టణాన్ని అప్ గ్రేడ్ చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్‌నే ప్రజలు నమ్మలేదని.. ఇక లేని ఫ్యూచర్ సిటీ అంటే నమ్ముతారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ చురకలు అంటించారు.

బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

సిరిసిల్లలో బిఆర్ఎస్, బిజెపిల ఘర్షణతో ఉద్రిక్తత

రాజన్న సిరిసిల్ల, అక్షరకలం ప్రతినిధి

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్టయిన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలపై బీజేపీ శ్రేణులు దాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు బీఆర్ఎస్ నేతలు గాయపడ్డారు. బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడినప్పటికీ బీఆర్ఎస్ నేతలు

నిరసనలు ఆపలేదు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ఉద్రిక్తతలు తలెత్తడంతో జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే, డీఎస్పీ నాగేంద్రచారి బీజేపీ నేతలను అడ్డుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక బీఆర్ఎస్ నేతలను సముదాయించి పంపించారు.

ధాన్యం కొనుగోళ్లలో తీవ్రనిర్లక్ష్యం

మండిపడ్డ ఎమ్మెల్యే సబితా రెడ్డి

వికారాబాద్,

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బోంరాస్ పేట మండలంలోని తుంకిమెట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పరిస్థితి ధీనంగామారిందన్నారు. వర్షాలకు తడిసి ధాన్యం మొలకలు వచ్చాయన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటో పె÷-దదె ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

ఆయనతో పాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి



తిరువనంతపురం అక్షరకలం ప్రతినిధి

కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం సరికాదు

బండి సంజయ్ లక్ష్యంగా బీఆర్ఎస్ పోస్టర్లు... స్పందించిన బీజేపీ చీఫ్

బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదన్న రామచందర్ రావు

బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదని, కానీ ఆయనపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు.బండి సంజయ్ పైనా, బీజేపీపైనా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బీఆర్ఎస్ రాష్ట్రమంతా పోస్టర్లు వేయించిందని విమర్శించారు. బండి సంజయ్ కుటుంబ సభ్యులు తప్పు చేస్తే న్యాయపరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కానీ బండి సంజయ్‌ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేయడమేమిటని ప్రశ్నించారు. బండి సంజయ్‌ని కేటీఆర్ లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో మహిళలపై నేరాలు 67 శాతం పెరిగాయని ఆరోపించారు. మహిళలపై జరిగిన అత్యాచారానికి సంబంధించి కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ బాలిక కేసులో లేదా మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్ళినప్పుడు లేదా తనను ఎమ్మెల్యే వేధిస్తున్నారని ఓ మహిళా సర్పంచ్ ఫిర్యాదు చేసినప్పుడు వారు రాజీనామా చేశారా అని నిలదీశారు.ప్రజా సమస్యలపై పోరాటం చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈ-కార్ రేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదని ఆరోపించారు.

షాట్ సర్క్యూట్ తో ఈత చెట్లు దగ్ధం

రాయికల్ మే 19 (అక్షర కలం) :

రాయికల్ మండలంలోని ఇటిక్యాల శివారు ఈతవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈత వనంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి అధిక సంఖ్యలో ఈత చెట్లు కాలిబూడిదయ్యాయి. ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇది నాలుగోసారి అని ట్రాన్స్‌ఫార్మర్ శిథిలావస్థకు చేరిందని, దానిని మార్చాలని, మరమ్మతులు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించలేదని బాధిత గీతాకార్మికులు ఆవేదనతో వాపోయారు. మంటలు ఆర్పే ప్రయత్నంలో గీతాకార్మికుల పనిముట్లు కూడా పూర్తిగా దగ్ధమై వారు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఎండల తీవ్రతకు తోడు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం తోడవడంతో గీతాకార్మికుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం గీతా కార్మికుల సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్, మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్ లు మాట్లాడుతూ....విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన గీతాకర్మికులకు కుటుంబానికి రూ. 1 లక్ష చొప్పున తక్షణ పరిహారం అందించాలని, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను 48 గంటల్లో తొలగించాలని, ఈత వనాల వద్ద వేసవి ఫైర్ సేఫ్టీ చర్యలు చేపట్టాలన్నారు.

ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో వరదల విపత్తులపై. అవగాహన సదస్సు.

అక్షర కలం / బూర్గంపహాడ్

సోమవారం రోజున బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు తెలంగాణ ఎస్ డి ఆర్ ఎఫ్,బృందాల ఆధ్వర్యంలోవరదలు, ప్రకృతివిపత్తులపైప్రజలకుఅవగాహన సదస్సునిర్వహించారు.సదస్సులో భాగంగాఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డి ఆర్ ఎఫ్,సిబ్బందివరదలు,అగ్నిప్రమాదాలు,భూకంపాలువంటిప్రకృతివైపరీత్యాల సమయంలో

తీసుకోవాల్సిన జాగ్రత్తలు,స్వీయ రక్షణ చర్యలు, రెస్క్యూ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. ఆధునిక సాంకేతికతలో భాగంగాడ్రోన్. ద్వారానిఘా,సహాయక చర్యలవిధానాన్నికూడాఆచరణాత్మకంగావివరించారు.ప్రజలకుఅవగాహనకల్పించేందుకుఅధికారులుగ్రామంలోవరదలకుగురయ్యేలోతట్టుప్రాంతాలను సందర్శించారు. ఆప్రాంతాల్లో ప్రజలఇళ్లవద్దకేవెళ్లి,వరదసమయంలోతీసుకోవాల్సినజాగ్రత్తలు,సురక్షిత ప్రదేశాలకు తరలింపు విధానం.లైఫ్ జాకెట్లవినియోగంపైస్వయంగాడెమో చూపించారు.ఆరెంజ్ లైఫ్ జాకెట్లు ధరించిన రెస్క్యూ సిబ్బంది,ఖాకీ యూనిఫామ్‌లోఉన్నపోలీస్‌అధికారులు కలిసి నిర్వహించిన ఈ డెమో విద్యార్థులను,స్థానికులను బాగా ఆకట్టుకుంది. విపత్తు సమయంలో భయాందోళనచెందకుండాఅప్రమత్తంగాఉండాలని,అధికారులసూచనలను తూచా తప్పకుండాపాటించాలని

అధికారులుసూచించారు. ఈకార్యక్రమాన్నిఉద్దేశించిఎంపిడిఓ. జమలారెడ్డిమాట్లాడుతూ .ఇలాంటిఅవగాహన

కార్యక్రమాలుగ్రామీణప్రాంతాల్లోఅత్యవసరసమయంలోప్రాణనష్టాన్నితగ్గించడంలోఎంతోఉపయోగపడతాయని,ప్రజలకు అవగాహన కల్పించాలని పలుమార్లుఈకార్యక్రమాలునిర్వహిస్తున్నాం అని తెలిపారు.కార్యక్రమం అనంతరంవిద్యార్థులు,సిబ్బందిఅడిగిన సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక

సర్పంచ్.మంద. నాగరాజు,ఉపసర్పంచ్ గుండె.వెంకన్న, ఎమ్మార్వో కె ఆర్ కె వి ప్రసాద్,ఎంపీడీఓ జమలారెడ్డి,సర్కిల్ సిఐ సతీష్,స్థానిక ఎస్సైచ్ఓ ఎస్సై మేడ.ప్రసాద్, ఆర్టీవో సంఘం.వెంకటపుల్లయ్య, అదనపు ఎస్సై నాగబిక్షం,పాల్గొన్నారు. అలాగేపాలకమండలిసభ్యులు,మండలవిద్యశాఖఅధికారిఎదు.సింహరాజు,పలువురుపంచాయతీఅధికారుల తో పాటుపలువురుజిల్లా,మండల

స్థాయిఅధికారులు,వివిధశాఖలఅధికారులు,వారిబృందంతోహాజరయ్యారు.విద్యార్థులు,స్థానికులుౌ ఎద్దసంఖ్యలో పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రంలో రవి వర్మకు పీహెచ్.డీ.

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఐ.ఎస్. రవి వర్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానోకాంపోజిట్ పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్లలో సోడియం అయాన్ ప్రసరణ యంత్రాంగం యొక్క అధ్యయనం' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రమేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రవి వర్మ పరిశోధన తదుపరి తరం శక్తి నిల్వ వినియోగం కోసం అధునాతన నానోకాంపోజిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ ఫిల్మ్ ల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలియజేశారు. ఈ అధ్యయనంలో చ్యూఖీ6 లవణం, ఇథలీన్ కార్బోనేట్ ప్లాస్టిసైజర్,ాశ్రీ2ా3, నానోఫిల్లర్ ను చేర్చిన పాలిమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్ వ్యవస్థను సంశ్లేషణ చేయడం ద్వారా గది ఉష్ణోగ్రత వద్ద మెరుగైన అయానిక వాహకతను సాధించారన్నారు.ఈ పరిశోధనలో, ఖీ×=, ణూజ, ూజుఏ, శ=ణ, ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ వంటి అధునాతన లక్షణీకరణ పద్ధతులను ఉపయోగించి, అభివృద్ధి చేసిన ఫిల్మ్ ల యొక్క నిర్మాణాత్మక, విద్యుత్, విద్యుద్వాహక, విద్యుత్ రసాయన ధర్మాలను అన్వేషించినట్లు తెలిపారు. సురక్షితమైన, అధిక పనితీరు గల సాలిడ్-స్టేట్ సోడియం-అయాన్ బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి నిల్వ వ్యవస్థలు, సూపర్ కెపాసిటర్లు, ఫ్యూయల్ సెల్స్, ఎలక్ట్రోక్రోమిక్ పరికరాలు, ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ లో ఈ పదార్థాన్ని ఉపయోగించడానికి బలమైన సామర్థ్యం ఉందని ఈ పరిశోధన ఫలితాలు నిరూపిస్తున్నాయని వివరించారు.భవిష్యత్ శక్తి సాంకేతికతల కోసం సమర్థవంతమైన, సుస్థిరమైన సాలిడ్-స్టేట్ ఎలక్ట్రోకెమికల్ పరికరాల అభివృద్ధికి ఈ అధ్యయనం గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. డాక్టర్ రవి వర్మ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ బీరప్ప కామరతి చౌడలమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

బీరప్ప చౌడలమ్మ దేవాలయాలకు 50000/- యభై వేల రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

ఘనంగా బీరప్ప కామరతి ఉ చౌడలమ్మ కళ్యాణం కళ్యాణం

అక్షర కలం సిద్దిపేట మే 18:

సిద్దిపేట పట్టణ ఏన్సాన్పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ బీరప్ప కామరతి ఉ చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ కులస్తులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అలాగే ఆలయ అభివృద్ధి పనుల కొరకు తనవంతు సహాయంగా రూ.50000/- యభై వేల రూపాయలను యాదవ కురుమ సంఘ సభ్యులకు విరాళంగా అందజేశారు.ఈ సహాయానికి సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వంగ రాజేశ్వర్ రెడ్డి సేవాభావాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యాదవ కురుమ సంఘ నాయకులు, మహిళలు, యువతతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో తీవ్ర ఉద్రిక్తత.. నేతన్న చౌరస్తా వద్ద రణరంగంగా మారిన బీజేపీ - బీఆర్ఎస్ ధర్నా..

రాజన్న సిరిసిల్ల జిల్లా::://

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం ఒక్కసారిగా రాజకీయ సెగలు రేగాయి. పట్టణంలోని అత్యంత కీలకమైన నేతన్న చౌరస్తా వేదికగా ప్రతిపక్ష పార్టీల మధ్య చెలరేగిన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా చేపట్టిన ధర్నా కార్యక్రమం కాస్తా, పరస్పర దాడులు, ఘర్షణలతో రణరంగంగా మారింది. ?ముందుగా నిర్ణయించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఇరు పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు నేతన్న చౌరస్తాకు చేరుకున్నారు. ఒకరినొకరు.. 'బండి సంజయ్ డౌన్ డౌన్' అంటూ బీఆర్ఎస్ శ్రేణులు, 'కేటీఆర్ డౌన్ డౌన్' అంటూ బీజేపీ కార్యకర్తలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి, తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చూస్తుండగానే ఇరు పార్టీల శ్రేణులు పరస్పరం దాడులకు దిగారు. నెట్టుకోవడాలు, పిడిగుద్దులతో చౌరస్తా ప్రాంతం అంతా గందరగోళంగా మారింది. కార్యకర్తలు కొట్టుకునే స్థాయికి చేరడంతో స్థానికులు, పాదచారులు భయాందోళనకు గురయ్యారు. ?పరిస్థితి చేతులు దాటిపోతుండటంతో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే స్వయంగా రంగంలోకి దిగారు. భారీగా పోలీస్ బలగాలను మోహరించి పరిస్థితిని సమీక్షించారు. ఎంత సర్దిచెప్పినా వినకుండా, పోలీసులకు ముప్పుతిప్పలు పెడుతున్న ఉభయ పార్టీల నేతలను, కార్యకర్తలను అదుపు చేయడానికి పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. లాఠీలకు పనిచెప్పిన పోలీసులు ఘర్షణ పడుతున్న ఇరువర్గాలను చెల్లాచెదురు చేశారు. నిరసనకారులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ?ఈ హఠాత్పరిణామంతో సిరిసిల్ల ప్రధాన రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ పూర్తిగా అంతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం నేతన్న చౌరస్తా వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తూ పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనతో సిరిసిల్ల పట్టణంలో ప్రస్తుతం ప్రశాంతత ఉన్నప్పటికీ, అంతర్గతంగా తీవ్ర రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది.

ఖమ్మం జర్నలిస్టుల ఇంటి కల... జూన్ 2తో నెరవేరుతుందా?

- టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజల హక్కుల కోసం నిరంతరం కలం పట్టే జర్నలిస్టులు నేడు తమ ఇంటి హక్కు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదంతో ఖమ్మం జర్నలిస్టుల కోసం 23 ఎకరాల 2 కుంటల భూమిని కేటాయించినప్పటికీ, ఇప్పటికీ ఆ ప్రక్రియ అమలులోకి రాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జర్నలిస్టులు నేడు అద్దె ఇళ్లలో జీవిస్తూ తమకోసం కనీస గృహ భద్రత కోసం ఎదురుచూడటం దురదృష్టకరమన్నారు.ఇటీవల ప్రభుత్వం జూన్ 2లోపు జర్నలిస్టులకు తీపి కబురు అందిస్తామని ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెంచిందని, అయితే ఖమ్మం జర్నలిస్టుల కోసం ఇప్పటికే ఆమోదం పొందిన భూమి అంశంపై మాత్రం స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న అంశాన్ని అమలు చేయకుండా కొత్త హామీలు ఇవ్వడం జర్నలిస్టుల్లో అయోమయాన్ని మరింత పెంచుతోందన్నారు. ప్రజల ఇళ్ల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులకు తమకోసం మాత్రం న్యాయం జరగకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.కొన్ని జర్నలిస్టు సంఘాలు హౌసింగ్ సొసైటీ ద్వారా స్థలాలు సాధ్యం కావని చెబుతుండగా, మరికొన్ని సంఘాలు ఏదో ఒక కోటా కింద అయినా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం విచారకర మన్నారు. అక్రిడేషన్ల పేరుతో అసలు పోరాటమైన గృహ హక్కుల అంశాన్ని పక్కనపెట్టి, కార్డుల కోసం జర్నలిస్టులు ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే జర్నలిస్టులు, తమ హక్కు విషయంలో మాత్రం ఎందుకు యాచించాల్సి వస్తోందనే ప్రశ్న ఇప్పుడు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోందన్నారు.ఖమ్మం జిల్లా పోరాటాల చరిత్ర కలిగిన నేల అని, హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు ఈ జిల్లా సాక్ష్యమైందని గుర్తుచేశారు. ఇప్పుడు జర్నలిస్టుల గృహ హక్కుల అంశం కూడా అదే స్థాయి ఉద్యమంగా మారే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన 23 ఎకరాల భూమిని వెంటనే జర్నలిస్టులకు కేటాయించాలని, సంఘాలు వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒకే వేదికపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని టి. సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు.

కొనుగోలు చేసి తరలించిన ధాన్యం సిఎంఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యం సిఎంఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గత ఖరీఫ్ లక్ష్యాలు పూర్తి చేసిన రైస్ మిల్లర్లు ఈసారి కేటాయించిన ధాన్యం లక్ష్యాల సాధన ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు అవసరమైన హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి .. జిల్లా కలెక్టర్ కె.హైమావతి

అక్షర కలం సిద్దిపేట మే 18:

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 98 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్డిసి వరలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఆర్థిక కార్యాచరణ అత్యవసరం

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్ధంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్మూజ్ జలసంధి పద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యవాసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అననింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబిం చాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు

నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి:: అడిషనల్ కలెక్టర్ సంగీత

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ

చేశారు.జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 80 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 12, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణఖేడ్ డివిజన్‌కు 19, జహీరాబాద్ డివిజన్‌కు 08 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువు వాగులను, ఓర్రెలను మట్టితో పూడ్చి ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారు.

ఆక్రమణదారులు చెరువుల లో మట్టి నింపి కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల మే 18 (అక్షర కలం)

అర్బన్ మండలం చెరువు వాగులను, ఓర్రెలను మట్టితో పూడ్చి ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారని. రఘురాములకోట శివారులోని ముప్పాల చెరువు ఓర్రెలను కబ్జాకు గురి కావడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, స్థానిక

రైతులు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ చెరువులు కుంటలను కాపాడుతామనే రాష్ట్రప్రభుత్వం మాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ పేరిట చెరువుల్లో పూడిక తీసి చెరువులను పునరుద్ధరించారు అని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ సరిహద్దు చెరువులు ముప్పాల చెరువు మోతె చెరువు కండ్లపల్లి చెరువు చింతకుంట చెరువులు ఆక్రమణలకు గురి అవుతున్నాయి. చెరువు వాగులను, ఓర్రెలను మట్టితో పూడ్చి ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారు. ముప్పాల చెరువు సుమారు 100 ఎకరాల కబ్జాకు గురి అయిందని ఓర్రెలు మాయమైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణదారులు చెరువుల లో మట్టి నింపి కబ్జా చేస్తుంటే నీటిపారుదల శాఖ పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. చెరువులు కబ్జాకు గురి అవుతున్న పట్టించుకోవడంలేదని తక్షణమే పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గూగుల్ ఆధారిత ఫోటో ద్వారా చెరువులను 2014 నాటి పూర్వ స్థితికి తీసుకువచ్చేందుకు చెరువుల్లో పోసిన మట్టి తొలగించాలని అన్నారు. కబ్జాకు గురి అయిన చెరువులు, ఓరేల ను కాపాడి, హద్దులు ఏర్పాటు చేసి, చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించాలి. మట్టితో కాలువలు పూడ్చి చెరువులు కుంటలను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి, చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ సమీపంలో పాలిష్ యూనిట్ నుండి వచ్చే దుమ్ము ధూళితో పంట పొలాలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాలిష్ యూనిట్ను తక్షణమే సిజ్ చేయాలి డిమాండ్ చేశారు. మట్టితో పూడ్చిన కాలువలలో నుండి మట్టినీ వారం రోజుల్లో తొలగించి కాలువలు ఒరేలను పునరుద్ధరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ప్రమాదంలో గాయపడిన మాలోతు శ్రీనివాస్‌ను పరామర్శించిన సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

అక్షర కలం సిద్దిపేట మే 18:

సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం బద్ది పండగ

రైతులు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ చెరువులు కుంటలను కాపాడుతామనే రాష్ట్రప్రభుత్వం మాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ పేరిట చెరువుల్లో పూడిక తీసి చెరువులను పునరుద్ధరించారు అని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ సరిహద్దు చెరువులు ముప్పాల చెరువు మోతె గ్రామానికి చెందిన మాలోతు శ్రీనివాస్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన విషయం తెలుసుకున్న సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆయనను పరామర్శించారు.శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న హరికృష్ణ మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కాంగ్రెస్ పార్టీ తరపున మరియు ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యత అని ఈ సందర్భంగా పూజల హరికృష్ణ పేర్కొన్నారు. ఈ పరామర్శించిన కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిముద్దున్ అహ్మద్,వాహాబ్, ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ , ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా పంశి, ఏఎంసి డైరెక్టర్లు ఎండి ఇమ్రాన్, పిడిశెట్టి ప్రభాకర్, జీవన్ నాయక్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాదెం.వీరయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన. పెఱిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం.శ్రీనివాస్,

అక్షర కలం / భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర పెఱిక కార్పొరేషన్ వైస్.చైర్మన్.గానూతనంగాబాధ్యతలు స్వీకరించిన బుడగం. శ్రీనివాస్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్. మాజీశాసనసభ్యులుపొదెం.వీరయ్య నివారినివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో అసంతరంవీరయ్య,బుడ గంశ్రీనివాస్,ని శాలువాతోసత్కరించినూతనంగా రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల. రవికుమార్,కాంగ్రెస్ నాయకులు తమ్ముళ్ల.వెంకటేశ్వర్లు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జెన్ జాతీయ గరిమ ఉత్సవ్. ఐటిడిఎ, పిఓ,బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం

ఏజెన్సీ మారుమూలదట్టమైనఅటవీ ప్రాంతాలలోనివసిస్తున్నగిరిజనులకు జెన్ జాతీయ గరిమ ఉత్సవ్ రెండు వేల ఇరవైఆరుద్వారాకేంద్రప్రభుత్వం మరియు తెలంగాణప్రభుత్వంద్వారా విడుదలయ్యేసంక్షేమపథకాలునేరుగా ప్రజలకు అందించడానికి జెన్ భాగీ దారి సబ్సే దూర్,సబ్సే పేహలే అనేనినాదంతోవివిధశాఖలఅధికారులు గిరిజనులను చైతన్యపరిచివారికి కావలసినమౌలిసదుపాయాలుకల్పించడానికి మీగ్రామాలకువస్తున్నందున
గిరిజనప్రజలుసద్వినియోగంచేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,అన్నారు.సోమవారం నాడు భద్రాచలంఐటీడీఏకార్యాలయంలోని
సమావేశమందిరంలోఐటీడీఏయూనిట్ అధికారులు మరియుగిరిజనుల సమక్షంలోజెన్.జాతీయగరిమఉత్సవ్ రెండు వేల ఇరవై ఆరు జన్ భాగి దారి అభియాన్ సబ్సే దూర్ సబ్సే

పహలేకార్యక్రమాన్నిఆయనలాంచనంగా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించేగిరిజన కుటుంబాలు వారి ఆచారాలు,వారి జీవనశైలి,పద్ధతులుచాలాపురాతనంగా ఉంటాయని,ఆ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోనీ గిరిజన యువకులు మరియు మహిళల సహాయంతో గ్రామములో ఇంటింటికి మరియు పొలాల గట్ల వెంబటతిరిగిసమస్యలు తెలుసుకుని వారికికావలసినమౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామంలోఆదిసేవకేంద్రాలలోప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం,విద్య, వైద్యం, వ్యవసాయం,లప్లీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు,మేకల పెంపకం, మునగ చెట్ల సాగు,జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు, జాబ్ కార్డ్స్,రేషన్ కార్డులు,క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు, ఓటర్ కార్డ్, బ్యాంకు అకౌంట్లగురించిగిరిజనులకు తెలియజేసి అర్హులైన వారికి అక్కడే దరఖాస్తులురాయించుకొనిపరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈనెల పద్దెనిమిది నుండి ఇరవై ఐదు వరకు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియోకవరేజ్.తప్పనిసరిగాచేయాలని అన్నారు గిరిజనుల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్నఈకార్యక్రమాలు ప్రతిశాఖఅధికారినిర్లక్ష్యంవైఖరికినబరచకుండా ప్రత్యేక శ్రద్ధతో అమలుచేసి ప్రతి ఒక్కగిరిజనులకులబ్ధిచేకూరేలా కృషిచేయాలనిఅన్నారు. ఈకార్యక్రమాలుభద్రాద్రికొత్తగూడెంజిల్లా ఏజెన్సీ ఏరియా పరిధిలోని నూట ముప్పై గ్రామాలు,ఖమ్మం జిల్లాలో ముప్పై గ్రామాలలో అధికారులు ప్రత్యేకంగా ఇంటింటికితిరిగిగ్రామములోనిగిరిజనుల సమస్యలు తెలుసుకుని వారికి కావలసినసంక్షేమపథకాలువివరాలు ప్రజల భాగస్వామ్యంతో సేకరించి ప్రతిపాదనలు తయారు చేస్తారని అన్నారు. అలాగే ఈ గ్రామాలలో ఈ రోజు నుండి ఇరవై ఐదు వ తేదీ వరకుప్రత్యేకంగామెడికల్.క్యాంపులు ఏర్పాటుచేస్తారనిఅన్నిరకాలజబ్బులకునిపుణులైనడాక్టర్లచేతవైద్య పరీక్షలుచేయిస్తారనిప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,జిల్లా నోడల్ అధికారి గా వ్యవహరిస్తారని, అలాగేఐటీడీఏయూనిట్.అధికారులకుప్రత్యేకఅధికారులుగానియ ుమించడంజరిగిందని,ఆమండలఎంపీడీవోలపర్యవేక్షణలోకార్య్ర కమాలుజరుగుతున్నందున సంబంధితఎంపీడీవోలు మీమండలంలోనివివిధశాఖలఅధికారులనుసమన్వయంచేసుకొ నికార్యక్రమాలువిజయవంతంఅయ్యేలాచూడాలనిఆయనకోరార ు.వారంరోజులపాటునిర్వహించేకార్యక్రమాలుతప్పనిసరిగా డాక్యుమెంటేషన్ మరియు ఫోటోలుతీయించిప్రత్యేకంగాతయారుచేసినయాప్.లోఐటిడిఏకా ర్యాలయానికి మరియు జిల్లా నోడల్ అధికారికి పంపించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని అశోక్,పి వి టి జి అధికారి గన్యా,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏడిఎంహెచ్వో సైదులు, ఎస్ డి సి ఆనందకుమార్,ఏ పీ ఓ పవర్ వేణు,ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్,
ఏవోసున్నం.రాంబాబు,ఇతర శాఖల అధికారులుతదితరులుపాల్గొన్నారు.

అక్షరకిలం
తెలుగు దినపత్రిక

ఆట



టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఆస్ట్రేలియా జట్టు

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజా ర్యాంకింగ్స్ విడుదల చేసింది. వార్షిక టెస్ట్ ర్యాంకింగ్స్ ఇవి. అలాగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ కు సంబంధించిన పాయింట్ల పట్టిక కూడా విడుదల అయింది. ఏడాది కాలంలో ఆయా జట్లు ఆడిన టెస్ట్ మ్యాచ్ లు, వాటిల్లో సాధించిన విజయాల ఆధారంగా తాజా ర్యాంకింగ్స్ ను రూపొందించింది ఐసీసీ. ఈ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు అగ్రస్థానంలో నిలిచింది. వార్షిక ర్యాంకింగ్‌ల ప్రకారం.. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 87.50 శాతంతో అగ్రగామిగా ఉంది. న్యూజిలాండ్ 77.78 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. భారత జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. టెస్ట్ ఫార్మట్ ఆస్ట్రేలియా తన నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తోంది.. ఏడాది కాలంగా. ఇందులో తన పాయింట్లను మరింత మెరుగుపర్చుకుంది. ఏకంగా మూడు అదనపు పాయింట్లను సాధించింది. దీంతో ఆ జట్టు ఖాతాలో ఉన్న పాయింట్ల సంఖ్య 131కి చేరుకుంది. టెస్ట్ ర్యాంకింగ్స్‌లోని మొదటి రెండు స్థానాలపై ఎటువంటి ప్రభావం చూపలేదు. ఆస్ట్రేలియాతో పాటు దక్షిణాఫ్రికా కూడా ఈ ఫార్మట్ లో తన అధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తోంది. ఆస్ట్రేలియా 131 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, 119 పాయింట్లతో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో ఉంది. 104 పాయింట్లతో భారత్ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఇంగ్లాండ్- 102, న్యూజిలాండ్- 101 పాయింట్లతో నాలుగు, అయిదు స్థానాల్లో నిలిచాయి. పాకిస్థాన్ 89 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానానికి చేరుకోవడానికి ఎగబాకింది. మిగిలిన జట్లలో శ్రీలంక 86 పాయింట్లతో ఏడు, వెస్టిండీస్ 68 పాయింట్లతో ఎనిమిది, బంగ్లాదేశ్ 67 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో ఉన్నాయి. ఐర్లాండ్- 25 పాయింట్లతో పదో స్థానానికి చేరింది. జింబాబ్వే- 10 పాయింట్లతో 11, ఆఫ్ఘనిస్తాన్ జీరో రేటింగ్‌తో చివరి స్థానంలో కొనసాగుతోంది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోనూ ఆస్ట్రేలియాదే ఆధిపత్యం. ఆ జట్టు 87.50 శాతంతో టాప్ లో ఉంది.

జట్టులోకి మిచెల్ స్టార్క్ ఎంట్రీ: అక్షర్ పటేల్

జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య ఉత్కంఠ పోరు జరుగుతోంది. ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అద్భుతమైన ఫామ్‌లో ఉండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.టాస్ గెలిచిన అనంతరం రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. పిచ్ కొంచెం పొడిగా, ప్యాచ్‌లుగా కనిపిస్తోందని.. అందుకే మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. రెండో ఇన్నింగ్స్ సమయానికి వికెట్ నెమ్మదించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. గత మ్యాచ్‌లో 228 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం జట్టులో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ఈ మ్యాచ్‌లో పూర్తిస్థాయి 40 ఓవర్ల అత్యుత్తమ క్రికెట్ ఆడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్ కోసం రాజస్థాన్ జట్టులో రవి బిష్ణోయ్, శుభమ్ దుబే తుది జట్టులోకి వచ్చారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోందని, లక్ష్యాన్ని ఛేదించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపాడు. గత వైఫల్యాలను పక్కన పెట్టి బేసిక్స్‌పై దృష్టి సారించడం ముఖ్యమని.. సానుకూల దృక్పథం, బాడీ లాంగ్వేజ్‌తో ఈ మ్యాచ్‌లో పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో జట్టులో మార్పులు అనివార్యమని ఆయన పేర్కొన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ మ్యాచ్ కోసం మూడు కీలక మార్పులు చేసింది. స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టులోకి తిరిగి రాగా.. చమీరాకు చోటు దక్కలేదు. అలాగే పాతుమ్ నిస్సంకా తుది జట్టులోకి రావడంతో డేవిడ్ మిల్లర్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. అశోక్ శర్మకు కూడా తుది జట్టులో అవకాశం లభించింది. హోమ్ గ్రౌండ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారా లేక ఢిల్లీ బౌలర్లు వారిని అడ్డుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



సన్‌రైజర్స్ లోకి అంబరీష్ ఎంట్రీ

ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపుతోంది. భారీ విజయాలతో దూసుకెళ్తోంది. వరుసగా అయిదు విజయాలను తన ఖాతాలో వేసుకుంది. మొన్నటికి మొన్న ముంబై ఇండియన్స్ ను వాళ్ల సొంత గడ్డ వాంఖెడే స్టేడియంలో చితగ్గొట్టడం అదరహో అనిపించుకుంది. ఈ మ్యాచ్ లో ఓడిన దెబ్బకు ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ప్లేఆఫ్స్ పై దాదాపుగా ఆశలు వదులుకున్నట్టయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ ఆరింట్లో నెగ్గింది. మూడింట పరాజయాన్ని చవి చూసింది. మొత్తం 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా అయిదు మ్యాచ్ లు ఆడాల్సి ఉందీ జట్టుకు ఇందులో ఇంకో మూడు గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది పాట్ కమ్మిన్స్ సేన.ఈ పరిస్థితుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. గాయపడ్డ శివం మావి స్థానంలో 18 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్ ఎంట్రీ అయ్యాడు. అతనితో కాంట్రాక్ట్ ను కుదుర్చుకుంది జట్టు మేనేజ్‌మెంట్. గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో వేలంలో 75 లక్షల రూపాయల ధరకు శివం మావిని జట్టులోకి తీసుకుంది సన్ రైజర్స్. గజ్జల్లో గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికీ దూరం అయ్యాడు. దీంతో ఆర్ఎస్ అంబరీష్ తో అతని స్థానాన్ని భర్తీ చేసింది.

అక్షరకిలం — సినిమా CINEMA

మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం.

ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్పు

గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది.

పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్

ముంబైలో ఒకటి..భోపాల్‌లో మరో ఈవెంట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷-లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రైరై రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' ఇప్పటికే రికార్డుల వేట మొదలుపెట్టినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోల ప్రీ-సేల్స్‌కు భారీ స్పందన లభిస్తోందని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయనుండగా.. జూన్ 3 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి.

ఎస్సీ విద్యార్థులు బెస్ట్ అవైలెబుల్ స్కీమ్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి పి. సాహితీ

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో చదువుచున్న యస్.సి. విద్యార్థినీ/విద్యార్థుల కొరకు 2026-27 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి (డే స్కాలర్) మరియు 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ/ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి పి. సాహితీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో (60) సీట్లు 1వ తరగతి (డే స్కాలర్) మరియు (62) 5వ తరగతి (రెసిడెన్షియల్) సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె అన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆసక్తి గల విద్యార్థినీ/ విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయము తేది. 01-04-2026 తరువాత గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000/- లోపు పట్టణ ణ ప్రాంతాల్లో నివసించే వారికి రూ. 2,00,000/- లోపు ఉండాలని ఆమె తెలిపారు. కుల, ఆదాయం (మీ సేవా ద్వారా పొందిన) ధృవీకరణ పత్రములు సమర్పించాలని, రేషన్ కార్డు, జనన ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు (ఉన్నట్లయితే) మరియు (2) పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో కార్యాలయ పని దినాల్లో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రూమ్ నెంబర్.

(గ్రా,17), రెండవ అంతస్తు,

న్యూ కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరి, యాదాద్రి భువనగిరి కార్యాలయములో

తేది. 15.05.2026 నుండి ధరఖాస్తులు పొందాలని ఆమె తెలిపారు. ఇటీవల ప్రభుత్వం రూపొందించిన చట్టం మేరకు షెడ్యూల్డ్ కులముల రిజర్వేషన్లను గ్రూప్ 1 లో 1% గ్రూప్ 2 లో 9% గ్రూప్ 3 లో 5% అడ్జిషన్లు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తేది. 06.06.2026 సాయంత్రము 5-00 గంశ్రీశ్రీల వరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రూమ్ నెంబర్.

(గ్రా,17), రెండవ అంతస్తు,

న్యూ కలెక్టరేట్ కాంప్లెక్స్, రాయగిరి, యాదాద్రి భువనగిరి కార్యాలయము నందు సమర్పించాలని ఆమె సూచించారు. ఈ పథకమునకు దరఖాస్తు చేసుకొనే విద్యార్థినీ/ విద్యార్థుల కుటుంబ సభ్యులలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గాని గతములో బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద గాని చదువు చున్నట్లయితే ఇప్పుడు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము లేదని ఆమె తెలిపారు. దీనికి సంబందించిన " డ్రా " జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తేది.10.06.2026న ఉదయం 11.00 గంటలకు డ్రా తీయబడునని,

1వ తరగతి యందు దరఖాస్తు చేసుకొనుటకు తేది. 01.06.2020 నుండి తేది. 31.05.2021 వరకు జన్మించిన వారు మాత్రమే అర్హులని , ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించ బడవని ఆమె అన్నారు.

నల్లగొండలో "ఉల్లాస్" వెలుగులు

డిజిటల్ అక్షరాస్యతతోనే మహిళా సాధికారత మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

పట్టణ ప్రాంతాల్లో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఉల్లాస్' కార్యక్రమం నల్లగొండలో ఉత్సాహంగా ప్రారంభమైంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి 2020) లో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమంపై సోమవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఆర్.పి లు, ఎస్.ఎల్.ఎఫ్ ఓబిలకు ఒకరోజు ప్రత్యేక అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.?మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర, డిడి. అనిల్ కుమార్, డిఎంసి శివాజీ, టిఎంసి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 'ఉల్లాస్' కార్యక్రమం కేవలం చదవడం, రాయడం నేర్పించడానికే పరిమితం కాలేదని, మహిళలను డిజిటల్ యుగానికి సిద్ధం చేస్తుందని కొనియాడారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం, ఆన్లైన్ బిల్లుల చెల్లింపులు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ, ఏటీఎం వాడకం వంటి రోజువారీ సాంకేతిక అంశాలపై మహిళలకు పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు.?ప్రతి మహిళా చదువుకుంటే, ఆమె కుటుంబంతో పాటు కాలనీ, మొత్తం నల్గొండ నగరం ప్రగతి పథంలో పయనిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.?ఆర్థికంగా, సామాజికంగా మహిళలు బలపడినప్పుడే నిజమైన సాధికారత సాధ్యం. ఉల్లాస్ ద్వారా నల్లగొండ కార్పొరేషన్ ను సంపూర్ణ అక్షరాస్యత దిశగా తీసుకెళ్తామని తెలిపారు.

పౌర హక్కులు, ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన...

కమిషనర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చట్టపరమైన అంశాలు, పౌర హక్కులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. వీటితో పాటుఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ పెడతామని, పట్టణ ఆరోగ్య కేంద్రాల సేవలను ప్రజలు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరిస్తామని చెప్పారు. డి.డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ఆర్థిక క్రమశిక్షణ ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. బ్యాంకు ఖాతాలు తెరవడం, పొదుపు అలవాట్లు పెంచడంతో పాటు, ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం పై ఆర్.పి లకు సమగ్ర శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. డి.ఎం.సి శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.పిలు, ఎస్.ఎల్.ఎఫ్ సభ్యులకు ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యాలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే అంశాలపై అధికారులు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సిఓలు, సిఎల్ ఆర్పిలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం కాంగ్రెస్ తోనే సాధ్యం

ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ

అక్షర కలం,(చౌటుప్పల్):

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన పిసాటి అనూష, ఊదరి మధురిమ లకు మంజూరైన రూ.1,00,116 ల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సర్పంచ్ జువ్వి నర్సింహ్మ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు,సబ్సిడీపై గ్యాస్ సిలిందర్లు,200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేసిందన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రాచకొండ భార్గవ్,ఐతరాజు శారదలింగస్వామి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు ఊదరి రవి,వల్లబోతు నరేష్,లబ్ధిదారుల తల్లిదండ్రులు, తదితరులు,పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పురపాలక సంఘం చైర్మన్మోగుదాల పావని రమేష్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్,17వ వార్డు కౌన్సిలర్చింతల ఉమామహేశ్వరి సాయిలు,మున్సిపల్ పురపాలక సంఘంకో ఆప్షన్ మెంబర్పస్తం గంగరాములు,చేతుల మీదిగాచెరుకు కాశమ్మ రామస్వామి,ఎస్.కె శిరీన్ సుల్తానా మునీర్,లకు చెక్కులనుఅందించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘంవ్యవసాయ మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపార్టీ ఉపాధ్యక్షులుమాదాని గోపాల్,ఐఎన్టియుసి అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, 17వ వార్డు అధ్యక్షులు యూసుఫ్,వీరమల్ల సత్తయ్య గౌడ్,మాదాని ఎల్లప్ప,తదితరులు, పాల్గొన్నారు.

జూన్ 02న రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి ఆరో తేజ్

అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదింటి కుటుంబాల సొంత ఇంటి నిర్మాణ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత విజయవంతంగా మంజూరై లబ్ధిదారులు గృహాలను నిర్మించుకున్నారు.ఈ నేపథ్యంలో జూన్ 02 న రెండవ విడత ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందకరమైనటువంటి నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి ఆరో తేజ్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో పేద కుటుంబాలకు అన్యాయం జరిగిందని నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి సొంత ఇల్లు నిర్మాణం కొరకై ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా మంజూరు చేసి వారి జీవితాలలో వెలుగు నింపిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కి మంత్రి మండలి,కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

నూతన ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన పి. పద్మప్రియ

అక్షరకలం దేవరకొండ :

దేవరకొండ నూతన రాజస్వ మండలాధికారి (ఆర్డీఓ)గా పి. పద్మప్రియ సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పూర్వపు అధికారి స్థానంలో బదిలీపై వచ్చిన ఆమె, సోమవారం శుభ ముహూర్తాన బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు రెవెన్యూ అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు, శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఆర్డీఓ పద్మప్రియ మాట్లాడుతూ.. దేవరకొండ డివిజన్ పరిధిలో ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు

దేవరకొండలో ఘనంగా 'ఫిట్ యాక్టివ్ తెలంగాణ' యోగా, 2కే రన్

అక్షరకలం దేవరకొండ:

ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం దేవరకొండ మున్సిపల్, మండల పరిధిలో 'ఫిట్ యాక్టివ్ తెలంగాణ' ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖిల్లా పార్క్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ 2కే రన్, యోగా ప్రదర్శన చేపట్టారు. మున్సిపల్ చైర్పర్సన్ పున్నా శైలజ వెంకటేష్, ఎంపీడీఓ డానియల్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి , సీడీపీఓ చంద్రకళ, ఎంఈఓలు మాతృనాయక్, రవి, ఎక్సైజ్, ఫారెస్ట్, మున్సిపల్ అధికారులు, పీడీలు, పీఈటీలు, అంగన్వాడీ సిబ్బంది, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న ఇండోర్, అవుట్డోర్ స్టేడియాలను త్వరగా అందుబాటులోకి తెచ్చి, స్థానిక క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసానివ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

జడల యషిల్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి కి లక్ష రూపాయల సాయం

యాదాద్రి భువనగిరి అక్షర కలం

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో టాప్ ర్యాంకు సాధించిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి సారా సాయి మాధవ్ కు "జడల యషీల్ గౌడ్ ఫౌండేషన్"(జె వై జి) ఆధ్వర్యంలో భువనగిరి లో సోమవారం లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో 581/600 మార్కులు సాధించిన సాయి మాధవ్, పై చదువుల కొరకు ఇట్టి డబ్బులను ఉపయోగించుకోవాలని అన్నారు. దాతలు అందించిన ఆర్థిక సహకారాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డి, విద్యార్థి తండ్రి సారా మల్లేష్ గౌడ్ , సారా సాయి మహేష్ పాల్గొన్నారు..

చేవెళ్ల డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని కలెక్టర్ కు వినతి.. ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరవత్ రాజేష్ నాయక్, జిల్లా ఇన్చార్జి భానోతు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తండాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ సమస్యలు తీర్చాలని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్టీ ల అభివృద్ధి కే వాడాలని, ట్రై కార్ బడ్జెట్ కేటాయించి ట్రై కార్ లోన్ తీసుకున్న వారికి డబ్బులు చెల్లించాలని, తెలంగాణ అసెంబ్లీలో గిరిజనుల కొరకు ప్రకటించిన బడ్జెట్ ను వెంటనే రిలీజ్ చేసి గిరిజన సంక్షేమానికి ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ లో మిషన్ భగీరథ నూతన పైపు లైను పనులు ప్రారంభం

యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ రాంనగర్ (22వ వార్డు) లో నూతనంగా ఇండ్ల నిర్మాణం జరిగిన ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా మిషన్ భగీరథ పైపు లైను లేదని స్థానికులు గత వారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పైపులైను పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ జాలిగం విష్ణేష్ తెలిపారు. ఇట్టి పనులను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి మరియు వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు స్థానికులు చల్ల కిషోర్, పుల్ల శివ, భూషపాక బిక్షపతి, జాలిగం శివ, శివతేజ, శ్రీనివాస్ చారి, దినేష్, సంతోష్ , మున్సిపల్ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల వేళ అప్రమత్తతే రక్షణ కవచం

నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

వియాష్ సైంటిఫిక్ కంపెనీలో ఘనంగా పారిశ్రామిక విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రమాదాలు సంభవించినప్పుడు మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, వ్యవస్థలను బలోపేతం చేసే విషయమై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు సోమవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీ (సైమ్ ల్యాబ్స్) లో నిర్వహించిన "మాక్ డ్రిల్" నమూనా విన్యాసానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగాల ప్రతిస్పందన, సంసిద్ధతపై వివిధ జిల్లాలలో సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన, సంసిద్ధతకు ఎంపిక కాగా, ఈ నమూనా కార్యక్రమాన్ని పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాస్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించడం జరిగింది. నమూనా విన్యాసాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు సంబంధిత కంపెనీ తక్షణమే స్పందించాలని, ఫైర్, వాటర్, వైద్య ఆరోగ్య శాఖల బృందాలు నిర్దేశించిన సమయంలో అప్రమత్తం కావాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ వారిని వారు కాపాడుకుంటూనే, తోటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందనతో పాటు, పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండడం, తద్వారా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు నమూనా విన్యాసాలు ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు ఉద్యోగులను ఏ విధంగా సంరక్షించుకోవాలో తెలుస్తుందని చెప్పారు. ఇలాంటి విన్యాసాల వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు చనిపోయేవారి సంఖ్యను పూర్తిగా తగ్గించడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్సలను అందించవచ్చని, తద్వారా సంఘటన సంభవించినప్పుడు ఎంతవరకు సిద్ధంగా ఉన్నామనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు హైదరాబాద్ నుండి కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో పరిశీలించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

అక్షర కలం : చిట్యాల

వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీరక, పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో మనస్తాపానికి గురై ఒక రైతు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మణిపాకల గ్రామానికి చెందిన శిరసనగండ్ల వెంకన్న (57) అనే రైతు వ్యవసాయ అవసరాల నిమిత్తం తన ఇంటిపై ఫైవ్ స్టార్ ఫైనాన్స్'లో సుమారు 5 లక్షల రూపాయల వరకు అలాగే తనకు తెలిసిన వారి వద్ద మరో 3 లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. అయితే, ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక వెంకన్న తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యాడు అని తెలిపారు. ?ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆయన, ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులందరూ పడుకున్న తర్వాత తన ఇంట్లోని రేకుల గదిలో ఉన్న ఇనుప రాడుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ?మృతునికి భార్య సైదమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య సిరిసినగండ్ల సైదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సబ్ ఇన్స్పెక్టర్ మామిడి రవికుమార్ తెలిపారు...

బీబీనగర్ లో ప్రజా పాలన,-ప్రగతి ప్రణాళిక లో భాగంగా యోగా కార్యక్రమం

అక్షర కలం బీబీనగర్

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం బీబీనగర్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు గ్రామ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్, గ్రామస్తులు, సిబ్బంది కలిసి 30 నిమిషాల పాటు యోగా ను నిర్వహించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక, శారీరక ఒత్తిడిని అధిగమించడానికి మరియు శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. యోగా అనంతరం గ్రామంలో పాదయాత్ర నిర్వహిస్తూ, ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పనులను ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి , గ్రామ ఉప సర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్ర సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ శ్రీనివాస్, బీబీనగర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చండూరులో అమరవీరులకు ఘన నివాళి

-- ఆశయాల సాధనకై మూడవ రోజు బస్సు యాత్ర

అక్షరకలం, చండూరు

తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా మూడవ రోజు నల్లగొండ జిల్లా చండూరు సమీపంలోని అమరవీరుల స్థూపానికి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల ఆశయాలను అడుగడుగునా స్మరిస్తూ, వాటి సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, తెలంగాణ ఆడబిడ్డల వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు వెలుగు వనిత, సమితి రాష్ట్ర కోశాధికారి మల్లోజు శ్రీనివాస చారి, సంస్కృతి సారధి బుల్లెట్ వెంకన్న, పల్లె లింగన్న పాల్గొన్నారు. అలాగే అమరవీరుల ఆశయాల సాధన సమితి సలహాదారు తిలకమళ్ళ లింగయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వరుకుప్పల కాలాస్త్రి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి బట్టు లింగం, ప్రజా కళాకారుడు గడ్డం కుమారస్వామి తదితరులు పాల్గొని అమరవీరుల త్యాగాలను కొనియాడారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, యోగ, వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా యువజన, క్రీడల, టూరిజం శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్, టూరిజం వీక్ సెలబ్రేషన్స్ ను సోమవారం గద్వాల ఇండోర్ స్టేడియం వద్ద ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు 5కే, 2కె మారథాన్, వాక్ థాన్, హెరిటేజ్ వాక్ లను జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రధాన రహదారుల మీదుగా నిర్వహించిన ఈ వాక్ లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే వివిధ శాఖల ఆధ్వర్యంలో సంబంధిత వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో యూత్ వీక్ సెలబ్రేషన్స్ ప్రధానమైనవని, వారం పాటు నిర్వహించే కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు.

యోగా జీవితంలో భాగం కావాలి

ఫిట్నెస్ ఉంటే రోగాలు దరిచేరవు

శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

2కే మారథాన్‌ను ప్రారంభించిన కలెక్టర్

నల్గొండలో యువజన వారోత్సవాలు ప్రారంభం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రతి ఒక్కరూ శారీరక మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న విద్యా గ్రామర్ స్కూల్లో నిర్వహించిన యోగ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈనెల 18 నుండి 23 వరకు యువజన వారోత్సవం నిర్వహించనున్నాము. ఇందులో భాగంగా సోమవారం" ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ" లో భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి, ఈ వారం రోజులపాటు ఫిట్ తెలంగాణ ఫిజికల్ లీటరసి పై కార్యక్రమాలు ఉంటాయి.మనుషులు ప్రతిరోజు వివిధ పనుల నిర్వహించడం వల్ల శరీరం అలసటకు గురవుతుంది, అందువల్ల ఆరోగ్యకరమైన భోజనంతోపాటు, వ్యాయామం, యోగ వంటివి చేయాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫిట్నెస్ పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి. యోగ, శారీరక వ్యాయామం ఇందుకు పనికొస్తాయి.యోగా జీవితంలో ఒక భాగం కావాలి. ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ అనుసరిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవు. ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అన్నారు. ఈ వారం రోజులపాటు ఫిట్ నెస్ తో పాటు, పర్యాటకానికి సంబంధించిన కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి అక్బర్ అలీ, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే మారథన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు.

ప్రజావాణిపై ఎస్పీ ఫోకస్

మహబూబ్‌నగర్, మే 18 (అక్షర కలం): ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డి. జానకి అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా పరిశీలించి, ప్రతి బాధితుడికి చట్టపరమైన న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చిన మొత్తం 26 ఫిర్యాదులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, మోసాలు, వేధింపులు, సివిల్ సమస్యలకు సంబంధించిన పలు ఫిర్యాదులపై బాధితుల వాదనలు ఓర్పుతో విన్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి కేసుల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై జాప్యం లేకుండా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ.. ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారికి అత్యంత ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి, చట్టపరమైన పరిధిలో వేగంగా పరిష్కరించేందుకు పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందన్నారు. బాధితులు పోలీస్ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి నమ్మకం కలిగేలా అధికారులు ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే స్పందించి, బాధితులకు సరైన సమాచారం అందించాలని తెలిపారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, ఆలస్యం అసలు సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా పోలీసు ఉన్నతాధికారులను కలిసే అవకాశం లభిస్తోందని, ఈ వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసులను పరిష్కరించాలి.

జోగులంబ గద్వాల జిల్లా అక్షరకలం ప్రతినిధి

ఎస్సీ ఎస్టీలపై దాడుల కారణంగా నమోదైన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు పరిహారాన్ని అందజేయాలని ఎంపీ మల్లురవి అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్డ్ కులాల, తెగల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు 239 అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 51 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. రకరకాల కారణాలతో కేసులను పరిష్కరించకపోవడం, బాధితులకు పరిహారాన్ని అందజేయడంలో జాప్యం చేయడం తగదన్నారు. ఈ కేసులకు సంబంధించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ప్రత్యేక చొరవతో పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఎంపీ కోరారు. కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అట్రాసిటీ కేసులు పరిష్కారం అయిన కేసుల్లో ఇప్పటి వరకు బాధితులకు రూ.50.25 లక్షల పరిహారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ మంజూరైనప్పటికీ వివిధ కారణాలతో రూ.40 లక్షల పరిహారాన్ని బాధితులకు అందజేసేందుకు పెండింగ్ లో ఉందన్నారు. కమిటీ సభ్యుల సహకారంతో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వారిని ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు.ఈ సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, కమిటీ సభ్యులు కురుమన్న, నర్సింహులు, సురేష్, మల్లికార్జున్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

మాదిగలు విద్యా, ఉద్యోగాల్లో రాణించాలి

---ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ

అక్షరకలం నల్గొండ

మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు శాస్త్రీయమైన విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుకొని ఎస్సీ వర్గీకరణ ద్వారా విద్య ఉద్యోగాలలో నియమకాలలో సంపూర్ణంగా రాణించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవిందు నరేష్ మాదిగ అన్నారు. నల్గొండ జిల్లా టీఎన్జీవోఎస్ భవన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత 7 దశాబ్దాలుగా ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం కొనసాగడం వలన మాదిగలు విద్యా ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని అన్నారు. నేడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా 9శాతం రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని అన్నారు. వర్గీకరణ వల్ల వస్తున్న రిజర్వేషన్ ఫలాలను సద్వినియోగం చేసుకునే విధంగా మాదిగ నిరుద్యోగులు, విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, విజ్ఞానాన్ని రోజురోజుకు అభివృద్ధి పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విధమైన అవగాహనను ప్రతి గ్రామంలో ఉన్న విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా 40 రోజులపాటు గ్రామ సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో విద్యాపరమైన విషయాలను తెలియచెప్తూనే మరోవైపు ఎమ్మార్పీఎస్ ఉద్యమం మీద సంపూర్ణమైన అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో ఉద్యమాన్ని పునర్నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలను నిర్మాణం చేసుకొని పెద్ద ఎత్తున జెండావిష్కరణలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు జనాభాలో మొదటి స్థానంలో ఉన్నట్లుగానే పేదరికంలోనూ, వెనుకబాటుతనంలోనూ, దినసరి కూలీలలోను, భూములు లేని వారిలోనూ మొదటి స్థానంలో ఉందని ఆవేదన చెందారు. అందువల్ల మాదిగ సామాజిక వర్గం, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత చైతన్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ నెల 23 న నల్లగొండ జిల్లా లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షత వహించగా ఎం ఎస్ పి

జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరసాని గోపాల్ మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జ దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కురపాటి కమలమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలపై నిర్లక్ష్యం వద్దు.. గడువులోగా పరిష్కరించండి

-- అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం

అక్షరకలం నల్గొండ

ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 89,కాగారెవిన్యూ శాఖకు 29 రాగా, తక్కిన 60 ఇతర శాఖలకు చెందినవి వచ్చాయి. జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పిడి రాజకుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

తరుగు తీస్తే చెప్పులతో కొడతాం

మిల్లర్లకు మాజీమంత్రి వార్నింగ్

కలెక్టరేట్ ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై జగదీష్ రెడ్డి నిప్పులు

జిల్లాలో మంత్రులు, మిల్లర్లు కుమ్మక్కు

రేవంత్ రెడ్డి ది దుర్మార్గపు పాలన అని ఫైర్

రాష్ట్రంలో నడుస్తున్నది మోదీ, చంద్రబాబు కలిసిన 'హైబ్రిడ్ ప్రభుత్వమని ఎద్దేవా

నాడు రోజుకు 500 కిలోమీటర్లు తిరిగానని వెల్లడి

రైతుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లాలోని రైతులతో కలిసి సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, జిల్లా మంత్రులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సమైక్య పాలన నాటి కష్టాలు మళ్లీ వచ్చాయి. ఆనాటి సమైక్య రాష్ట్రంలో రైతులు పడ్డ కష్టాలే ఇప్పుడు మళ్లీ తెలంగాణలో కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో నల్గొండను ఫ్లోరైడ్ భూతం పట్టి పీడించింది. అందుకే కేసీఆర్ 'మిషన్ భగీరథ' పథకం చేపట్టి జిల్లా నుంచి ఫ్లోరైడ్ మహమ్మారిని పూర్తిగా తరిమేశారు. కేంద్ర ప్రభుత్వం వడ్లు కొననప్పుడు.. ఆనాడు ఢిల్లీ వేదికగా కేసీఆర్ ధర్నా చేసి రైతు పక్షాన నిలిచారు. ?24 గంటల ఉచిత కరెంట్, సాగునీరు, రైతుబంధు పెట్టుబడి ఇచ్చి రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్. బిఆర్ఎస్ హయాంలో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేసి రైతులకు వెనువెంటనే డబ్బులు జమ చేశామని పేర్కొన్నారు. తెలంగాణలో ఇప్పుడు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన సాగిస్తూ రైతులను ఏడిపిస్తున్నాడు. రైతులను పట్టిపీడిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు, రైతులు చెప్పులతో కొట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. మోదీ, చంద్రబాబు కలిసిన 'హైబ్రిడ్ కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.ఈ జిల్లా సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. హెలికాప్టర్లు లేనిదే ఆయన కాలు కింద పెట్టడం లేదు. మంత్రులకు రైతుల కష్టాలు అస్సలు పట్టడం లేదు. జిల్లా మంత్రులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారు. మిల్లర్ల వద్ద మంత్రులు భారీగా డబ్బులు తీసుకున్నారు. అందరూ కలిసి రైతుల కష్టాన్ని దోపిడీ చేస్తున్నారు. తరుగు తీస్తే చెప్పులతో కొడతాం. రైతులను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలో రోజుకు 500 కిలోమీటర్లు కార్లో తిరుగుతూ క్షేత్రస్థాయి పరిశీలన చేసేవాడిని. రోజుకు మూడు రివ్యూలు నిర్వహిస్తూ ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టేవాళ్లం.కానీ నేడు జిల్లాలో ఒక్క మంత్రి కూడా రైతులకు అందుబాటులో కనిపించడం లేదు. మంత్రుల నిర్లక్ష్యం వల్ల రైతులు కన్నీరు పెడుతున్నారు. వెంటనే ఐకేపీ కేంద్రాల ద్వారా ఎలాంటి తరుగు లేకుండా వరి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జగదీష్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలోకి వెళ్లి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎండాకాలంలో వయోవృద్ధుల ఆరోగ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

--డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి మాధవి లత

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజ్ వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి. మాధవి లత సోమవారం కలెక్టరేట్ సమీపంలోని రాయగిరి సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సహృదయ ఆశ్రమంలో ఉంటున్న వయోవృద్ధులతో ఆమె ముఖాముఖి జరిపి ఆశ్రమంలో కల్పిస్తున్న వసతుల గురించి సమీక్షించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వయోవృద్ధుల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వయోవృద్ధులకు ఆశ్రమము ముందు స్థలంలో సరైన నీడకై షెడ్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేసారు. తదుపరి భువనగిరిలోని గ్రేస్ బాలల హోం ను సందర్శించి, ఈ వేసవి సెలవుల్లో బాలలకు వివిధ స్కిల్స్ లలో శిక్షణ ఇప్పించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

16 వేల విరాళం తో 70 వేల విలువైన ఔషధాలు

--పశు ఔషధ బ్యాంక్ నకు దాతల విరాళం అభినందనీయం

--డాక్టర్ పెంటయ్య

అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్య శాలలో పశుపోషకుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ నకు పశు ఔషధాలను విరాళంగా ఇచ్చిన జంతు ప్రేమికులైన దాతల సహకారం అభినందనీయం అని ప్రశంసించిన స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య. నడిగూడెం మండలం పశువైద్యాధికారులు డా. మాడుపల్లి రవికుమార్, డా. అఖిల దంపతులు పదివేల రూపాయలు, నీటిపారుదల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ చలమల్ల వెంకటలక్ష్మారెడ్డి విరాళం ఐదువేల రూపాయలు, ఉపాధ్యాయుని కుడుముల నిర్మల ఉపేంద్రయ్య విరాళం ఒక వేయి రూపాయలు మొత్తం పదహారు వేల రూపాయల తో వివిధ అంతర్జాల మాధ్యమాల ద్వారా డిస్కౌంట్ పద్ధతిలో సుమారు డెబ్భై వేల రూపాయల విలువైన శస్త్ర చికిత్సల మత్తు సూదులు -50, కుట్లకు వాడే పిన్నుల మిషన్ లు, కుట్ల దారాలు, ఇతర పనిముట్లు అత్యవసర పశు ఔషధాలు, పరికరాలు పశు ఔషధ బ్యాంక్ నకు సేకరించడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు. పట్టణం నుండే కాక జిల్లా నలుమూలల నుండి, పక్క జిల్లాలు మరియు పక్క రాష్ట్రం నుండి వస్తున్న సంక్లిష్ట సమస్యల జంతువులకు ఎంతగానో ఈ ఔషధాలు ఉపయోగకరమని , అవి అందించిన దాతల దాతృత్వం వేలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమములో చిలుకూరు మండల పశువైద్యాధికారి డా కే వీరారెడ్డి, సిబ్బంది పోటు వెంకటేశ్వరరావు, రాజు, చంద్రకళ పాల్గొన్నారు.

యోగ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక

99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మోడల్ స్కూల్ యందు యోగ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,వార్డ్ సభ్యులు సూర పెళ్లి వెంకటేష్,పందుల యాదగిరి గౌడ్,బల్గూరి శివ,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సమ్మర్ క్యాంప్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు,పాల్గొన్నారు.

నకిరేకల్‌లో ఘనంగా మారథాన్ ర్యాల--- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

అక్షరకలం నకిరేకల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా సోమవారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన మారథాన్ ర్యాలీ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈ ర్యాలీలో స్వయంగా పాల్గొని యువతను, ప్రజలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ?ఆరోగ్య చైతన్యానికి మారథాన్ ఒక వేదిక అని, మారుతున్న జీవనశైలిలో యువత ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు, వ్యాయామం, మారథాన్ వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ ర్యాలీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గిరీశం తెలిపారు. ?ఈ మారథాన్ ర్యాలీకి పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, యువతీ యువకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కి అపూర్వ స్పందన

భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భువనగిరి, బీబీనగర్, గుండాల, భువనగిరి ఆర్డీవో కార్యాలయానికి సంబంధించి దరఖాస్తులు మండలానికి మూడు చొప్పున, అలాగే మూటకొండూరు, అడ్డగూడూరు, రాజా పేట, యాదగిరిగుట్ట, తుర్కపల్లి మండలాలకు సంబంధించి ఒకొక్క దరఖాస్తు చొప్పున మొత్తం 17 దరఖాస్తులు వచ్చాయని ఆయన అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆర్డీవో తెలిపారు. ఎండాకాలంలో సైతం ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆయా మండలాల డిప్యూటీ తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ టౌన్ ఎస్ ఐ గా కస్తూరి సతీష్ బాధ్యతల స్వీకరణ

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ టౌన్ ఎస్ ఐ గా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన కస్తూరి సతీష్. ప్రజా ప్రయోజనం పరిపాలన కారణాల నేపథ్యంలో జరిగిన బదిలీలలో భాగంగా నాగార్జున సాగర్ టౌన్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న జి ముత్తయ్యను నల్లగొండ వేకెన్సీ రిజర్వు కు అటాచ్ చేయగా, దేవరకొండ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కస్తూరి సతీష్ ను నాగార్జునసాగర్ టౌన్ ఎస్ ఐ గా బదిలీ చేస్తూ నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏఐటీయూసీ విఫలం

మందమర్రి, మే 18 అక్షర కలం:

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఏఐటీయూసీ సంఘం పూర్తిగా విఫలమైందని ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, నరేందర్ లు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రెండు సంవత్సరాల ఆరు నెలలు నుండి కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేకపోయారని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్మిక అనుబంధ సంస్థ టీబీజీకేఎస్ చేసింది ఏమీ లేదని అన్నారు. ఎన్నో కార్మిక సమస్యలను పోరాడి సాధించిన ఐఎన్టీయూసీ సంఘాన్ని నిందించడం సరైనది కాదన్నారు. కార్మికుల సమస్యలు తెలంగాణ కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఐఎన్టీయూసీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ఐఎన్టీయూసీ నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు.

ఆన్‌లైన్ మందుల విక్రయాలను నిర్మూలించాలని వినతి ;

మెడికల్ షాప్ యజమానుల బంద్ కు పిలుపు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,18)

మరికల్ మండల కేంద్రంలో సోమవారం మండలంలోని మెడికల్ షాప్ యజమానుల ఆధ్వర్యంలో మరికల్ మండల తహసిల్దార్ రామకోటికి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు పెరగడంతో స్థానిక మెడికల్ షాపులకు అసమాన పెట్టుబడులు, ఆదాయం తగ్గడం మరియు ప్రజలకు సేవల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. అందువల్ల, ఆన్‌లైన్ మందుల విక్రయాలపై నియంత్రణ లేకపోతే స్థానిక వ్యాపారాలు బ్యాక్స్ అవ్వవచ్చని తమ ఆందోళనను వెల్లడించారు.
వినతి పత్రంతో పాటు, మెడికల్ అసోసియేషన్ ఆహ్వానంపై మే 20న తెలంగాణలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చారు అని ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ షాప్ యజమానులు:
రాఘవేంద్ర మెడికల్ షాప్ --- బాలరాజు గౌడ్
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్ షాప్ --- అశోక్ శెట్టి
ఆదిత్య మెడికల్ షాప్ --- బోంత సతీష్
జివిన్జి మెడికల్ షాప్ --- గోవర్ధన్ గౌడ్
వాసవి ఫార్మసీ --- ప్రభాస్
అజీజ్ మెడికల్ --- మహమ్మద్ మోసిన్
ఇతర స్థానిక మెడికల్ షాప్ యజమానులు
తత్ఫణమే సంబంధిత అధికారుల నుంచి స్పందన లభించనప్పటికీ, స్థానిక కమ్యూనిటీ మరియు రోగి సేవల పరిరక్షణకు సంబంధించి ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ సాంస్కృతిక సైన్యాన్ని తయారు తయారు చేయాలి -- ఎం ఏ జబ్బార్- పాటిమీదగుంపు

అక్షర కలం/ కారేపల్లి :

ప్రజానాట్యమండలి జిల్లా స్థాయిపాటల శిక్షణా శిబిరం పాటిమీదగుంపు గ్రామం లో రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ జబ్బార్ మాట్లాడుతూ దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నదని ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతున్నదని, ప్రజల హక్కులు కాలరాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని బలహీన పరిచి మతాల పేరుతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ సంస్కృతి పేరుతో విచ్ఛిన్నం చేస్తున్న పరిస్థితుల్లో ప్రజల కోసం ప్రజల తరుపున ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించుకోవాలని దానికోసం సాంస్కృతిక సైన్యాన్ని తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మూడు రోజుల పాటు జరుగుతున్న జిల్లా స్థాయి పాటల శిక్షణ శిబిరం కు ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు కే నరేంద్ర ప్రిన్సిపాల్ గా వ్యవహరించడం జరుగుతుంది. పాటల శిక్షకులుగా పాటల పెద్దన్న జగన్, వేముల సదానంద్ లు శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మోటమర్రి జగన్మోహన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మార్తి కొండల్ రావు, ఈ శిక్షణ కార్యక్రమ నిర్వహణ లో వ్య" కా" స" నేత కొండబోయిన నాగేశ్వరావు, ఐద్వా నాయకురాలు ఉమా గిరిజన సంఘం నేత వజ్జ రామారావు పాటిమీదగుంపు నాయకులు సూరపాక సర్వయ్య, ధనమ్మ, బచ్చల బుజ్జమ్మ, దారావత్ వినోద్ కుమార్, ఉప్పాల రమాదేవి, దరావత్ సరిత, ఈసం వీరస్వామి, దరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా మూడ్ మల్ నిలువు రాళ్ళు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 18)

ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ నిలువు రాళ్ల (మెన్హిర్స్) ను ఆమె సందర్శించారు. నిలువు రాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు ఆర్కియాలజీ శాఖకు చెందిన అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వరకు యువజన క్రీడా/పర్యాటక వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ కు సంబంధించిన వారోత్సవాల టూరిస్ట్ గైడ్ పోస్టర్ తో పాటు మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత ను తెలిపే ప్రచార పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఆర్ వో రషీద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేశ్ శెట్టి, మూడ్ మల్ సర్పంచి, పురావస్తు శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని, విపత్తుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని మాన్సూన్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు చేపట్టిన ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.డి.ఎం.ఏ) మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ ఎక్సర్సైజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరదల వంటి విపత్తుల సమయంలో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సాధారణంగా ప్రజలు నీరు కళ్లకు కనిపించే వరకు ఇళ్లను ఖాళీ చేయరని, ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు అధికారికంగా ఎవాక్యుయేషన్ సూచనలు ఇచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.వర్షాకాలంలో సంభవించే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందిన వెంటనే వివిధ శాఖలు ఏ విధంగా స్పందించాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, రెస్క్యూ బృందాలు ఎలా పనిచేయాలి, రిలీఫ్ క్యాంపులను ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై స్టెప్ బై స్టెప్ విధానంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, టిఎస్టిడి, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సాధన నిర్వహించి నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవచ్చన్నారు.అంతకుముందు మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగ వరదల కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్ సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేసింది. స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేర్చడం జరిగింది.రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ బాధితులకు అందించాల్సిన ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, భూ పత్రాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయంలో వెంట తీసుకుని వెళ్లేందుకు ప్రతి కుటుంబం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు.ప్రజల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేలా మాక్ ఎక్సర్సైజ్ చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ బి. మరియాదాస్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్ ఏఎంవిఐ, టీజీ ఎన్పిడిసిఎల్, వైద్య, ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, మునిసిపల్, రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, రెస్క్యూ బృందాలు, ఆపద మిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని మరింత పకడ్బందీగా అమలు చేయాలి....

- ప్రజలకు మరింత చేరువలో డివిజన్ కార్యాలయాల్లో ప్రజావాణి....

- రాష్ట్రస్థాయి ప్రజావాణి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రాకేష్ రెడ్డి.....

మెదక్ /కొల్చారం మే18(అక్షరకలం):-

ప్రజావాణిని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలకు చేరువలో డివిజన్ కార్యాలయంలో ప్రజావాణి పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్శించారు.అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో ప్రజావాణి బలోపేతంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి మరిన్ని కౌంటర్లు పెంచాలని, ప్రజావాణి లో కొన్ని చిన్న చిన్న మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయాలన్నారు . ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలోపరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కారం లో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రజావాణి అధికారి శృతి నాయక్ , అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్, రాజేశ్వర్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,18)

వరద ముప్పు ముంచెత్తితే.. క్షణాల్లో రక్షించే చర్యలపై కృష్ణా మండలం వాసునగర్ లో జిల్లా యంత్రాంగం లైవ్ డెమో. భవిష్యత్తులోసంభవించే ఎలాంటి విపత్తుల నైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ డి ఎం ఏ) ఆదేశాలు, రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్ డి ఆర్ ఎఫ్) సూచనల మేరకు నారాయణపేట జిల్లా కృష్ణా మండలం నదీ పరివాహక ప్రాంతమైన వాసునగర్ లో సోమవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. భారీ వరదలు సంభవించిన సందర్భంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందనా బృందాలు ఎలా పనిచేయాలనే అంశాలపై ఈ మాక్‌డ్రిల్ చేపట్టారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా వరదల కారణంగా వాసు నగర్ లో ముంపునకు గురై చిక్కుకున్న ప్రజలను ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక, పోలీస్ శాఖలు సురక్షితంగా రక్షించే చర్యలను ప్రదర్శించారు. స్పందనా బృందాలు సమన్వయంతో పనిచేస్తూ బోటు, లైఫ్ జాకెట్ల సాయంతో ప్రజలను రక్షించి, ప్రథమ చికిత్స అందజేసి అంబులెన్సులో సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. ఈ మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించి, సహాయక చర్యల నిర్వహణ తీరును దగ్గరుండి పర్యవేక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు వచ్చి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సమయంలో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ప్రజల్ని ఎలా కాపాడాలని అంశంపై మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ శాఖలు సంసిద్ధత కోసం ఈ మాక్ డ్రిల్ అనేది ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. వరదలు వచ్చి అత్యవసర పరిస్థితులు ఏర్పడే ఏడు ప్రదేశాలను జిల్లాలో గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 10 సెంటీమీటర్స్ పైన వర్షపాతం నమోదు అయితే కృష్ణానది కి 6 నుంచి 7 లక్షల క్యూసెక్కుల నీరు వస్తే వాసు నగర్ లో వరద నీటితో అత్యవసర పరిస్థితి ఏర్పడే నేపథ్యంలో ఇక్కడ మోక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, నీటిపారుదల శాఖ, ఇతర ముఖ్యమైన శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలను సంసిద్ధతను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సీ రాజేందర్ గౌడ్, డీఎఫ్ఓ సురేష్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ ఈ వెంకట రమణ, ఆర్టీవో మేఘా గాంధీ, పీ ఆర్ ఈ ఈ అశోక్, జిల్లా మత్స్య అధికారి రెహమాన్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, డీపీ ఆర్ వో రషీద్, కృష్ణా తహసిల్దార్ శ్రీనివాస్, వాసు నగర్ సర్పంచ్ సాశేతమ్మ, ఇతర జిల్లా శాఖల అధికారులు,రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

నూతన పీ హెచ్ సీ ని పరిశీలించిన కలెక్టర్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,18)

నారాయణ పేట జిల్లా కృష్ణా మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. కోటి 43 లక్షల తో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక పరిశీలించారు. కేంద్రంలోని వివిధ విభాగాల గదులను చూశారు. ఇంత వరకు కృష్ణా మండలానికి పీ హెచ్ సీ లేదా అని ప్రశ్నించగా కృష్ణా మండలం కొత్తగా ఏర్పడిందని, గతంలో మాగనూరు పీ హెచ్ సీ లోనే కృష్ణ మండలానికి చెందిన ప్రజలు సేవలు పొందేవారని, ఇప్పుడు కొత్తగా నిర్మించిన పీ హెచ్ సీ అందుబాటులోకి రానుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కలెక్టర్ కు తెలిపారు. నూతన పీ హెచ్ సీ లో ఇంకా ఏమైనా పనులు మిగిలి పోయాయా? అని కలెక్టర్ అడగడంతో .. పనులన్నీ పూర్తయ్యాయని డీ ఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. అయితే జూన్ 2 న నూతన పీ హెచ్ సీ ప్రారంభోత్సవానికి జిల్లా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తహసిల్దార్ శ్రీనివాస్, డిపివో భిక్షపతి, కృష్ణా గ్రామ సర్పంచి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు: ఎస్సై చింతకాని

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దుల్లో బాస్వపురం రోడ్డు చెక్ పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. ముఖ్యంగా అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప, ఏ పరిస్థితుల్లోనూ నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు.

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి, భీమారం లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. భీమారం మండలం అంకుశపూర్, నస్పూర్ మండల కేంద్రంలో గల రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియ పరిశీలించారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : ఖానాపురం ఆఫీసులో తెలంగాణ వీరనారి మహిళా సంఘం (రిజిస్ట్రేషన్ నెం : 234) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఖమ్మం జిల్లా సమావేశం సిహెచ్ సత్యవతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి , సఖి అడ్మిన్ అరుణ పాల్గొని మహిళ స్టడీ సర్కిల్ 50 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ బండి భగీరథ్ కేసును పోలీస్ అధికారులు నీరుగార్చే ప్రయత్నం చేయకుండా నిష్పాక్షిక విచారణ జరిపించి బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు . మైనర్ బాలికల పై మరియు వృద్ధులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని అరికట్టే ప్రయత్నం ప్రభుత్వాలు చేయాలని కొత్త చట్టాల ద్వారా కఠినమైన శిక్షలు విధించి ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలన్నారు . ఆడపిల్లల చదువు , ప్రయాణాలపై ఆంక్షలు విధించే తాలిబన్ల కొత్త చట్టంను కూడా రద్దు చేయాలని ఇలాంటి విధానాల వల్ల బాల్య వివాహాలు మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు . సఖి అడ్మిన్ అరుణ మాట్లాడుతూ మహిళలపై దాడులు కుటుంబ కలహాలు మైనర్ బాలికల మీద అత్యాచారాలు వీటన్నిటిమీద సఖి సెంటర్ అండగా ఉంటుందని బాధితులకు ఆశ్రయమిస్తుందని వారికి అండగా ఉండి కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబాలను ఏకం చేసి పంపిస్తామని అలాగే సఖి సెంటర్ లో ఉన్నటువంటి చట్టాలను తెలుసుకొని ప్రజలకు మంచి వారధి లాగా సఖి పనిచేస్తుందని అన్నారు .

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18:

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా

యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన తెలంగాణ మారథాన్-ఫిజికల్ లీటరసి కార్యక్రమంలో డిసిపి భాస్కర్, గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఎసిపి ప్రకాష్, యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మన దేశం యువ భారతదేశం అని, దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. నో టు డ్రగ్స్ – ఎస్ టు ఎక్సర్సైజ్ నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఆనందోళనల నుంచి బయటపడవచ్చునని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన పర్వీన్ సుల్తానా, ఫర్జానా నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కమ్మరి రాజేశ్వరి నిరుపేద అయిన తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్టిఆర్ నగర్ కు చెందిన ముజ్జగ స్వప్న కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి

గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్సి నేతకాని గూడెంలో మంజూరు అయిన బోర్ వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం వినాయక నగర్ కాలనీవాసులు తమ కాలనీలో ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న బీడీ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మాకులపేట గ్రామానికి చెందిన ముత్తినేని రాజమణి తన పొలంలో సాగు చసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పూర్తిగా నాశనం చేశాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 64 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన జిల్లా అధికారులు తమ మండలాల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, దిగుమతి, హమాలీల సంఖ్య పెంపుదల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు పర్యాటక రంగం ఆధ్వర్యంలో నిర్వహించవలసిన కార్యక్రమాల సంబంధిత కరపత్రాలు, గిరిజనుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన జన జాతీయ గరిమ ఉత్సవ్ 2026 సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. యువ టూరిజం క్లబ్, అవగాహన కార్యక్రమాలు, హెరిటేజ్ వాక్, స్థానిక ఇన్ఫ్లుయెన్సర్, యూట్యూబర్స్ సమావేశం, స్వచ్ఛత, టూరిజం బ్రాండ్ విడుదల, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ లో భాగంగా గిరిజన గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, ఆరోగ్యం, విద్యుత్, ఇండ్ల నిర్మాణం వంటి కనీస సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి గర్వకారణం కావాలి : మంత్రి వాకిటి శ్రీహరి

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యువజన -- క్రీడా వారోత్సవాలు ప్రారంభం

99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్ : మే18,(అక్షర కలం న్యూస్)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యువజన మరియు క్రీడా వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన జుంబా కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి పాల్గొని యువతతో కలిసి ఉత్సాహంగా జుంబా చేశారు. అనంతరం నిర్వహించిన 5 కిలోమీటర్ల వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.పెద్ద సంఖ్యలో యువత, క్రీడాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

స్టేడియం మొత్తం యువత నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ యువత శక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు కనీసం రెండు గంటలు మైదానంలో గడిపే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగిపోకుండా క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని మంత్రి సూచించారు. "ఓడిపోతే మళ్లీ గెలవాలనే ధైర్యం నేర్పేది క్రీడలే" అని పేర్కొన్నారు. యువత తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని క్రీడలపై ఆశ, శ్వాస, ధ్యాస పెంచుకుంటేనే ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు.భారతదేశం వంటి 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో రావాల్సినన్ని పతకాలు రాకపోవడం బాధాకరమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ కంటే చిన్న దేశాలైన సౌత్ కొరియా వంటి దేశాలు ఒలింపిక్స్‌లో గణనీయమైన పతకాలు సాధిస్తున్నాయని గుర్తుచేశారు. మన యువతలో అపార ప్రతిభ ఉందని, సరైన ప్రోత్సాహం మరియు శిక్షణ కల్పిస్తే తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు.గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసేందుకు సీఎం కప్ వంటి పోటీలను నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో ఆడే అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం యువత మరియు క్రీడాకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యువజన మరియు క్రీడా వారోత్సవాలు యువత తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

నారాయణపేట: వరుస దొంగతనాలు చేసిన ముసుగు దొంగను మక్తల్ పోలీసులు అరెస్ట్ చేశారు;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,18)

నారాయణపేట: మక్తల్ పోలీసులు వరుస దొంగతనాలు చేసిన ముసుగు దొంగను అరెస్ట్ చేసి భారీ నగదు, బంగారం, వెండి ఆభరణాలు, చోరీకి ఉపయోగించిన పనిముట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

ప్రముఖ వివరాలు:

18.05.2026 తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో మక్తల్ ఎస్ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి నేతృత్వంలో నారాయణపేట క్రాస్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఒక వ్యక్తి పోలీసులను చూసి అనుమానాస్పదంగా బైక్‌ను వదిలి పారిపోయే ప్రయత్నం చేశాడు. అధికారులు వెంటపడి అతడిని అదుపులోకి తీసుకుని విచారించిన సమయంలో అతని పేరు కర్రెం సూర్యనారాయణ ఏ తిమ్మప్ప (వయస్సు 27), తండ్రి: కే. తిమ్మన్న, నివాసం: అంబేద్కర్‌నగర్ కాలనీ, మక్తల్ అని గుర్తించారు. విచారణలో నిందితుడు మక్తల్ మరియు మరికల్ పోలీసులు నమోదు చేసిన పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేసినపుడు మంకీ కెప్, ముసుగు, గ్లోవ్స్, ఎలక్ట్రిక్ కట్టర్, భారీ సుత్తి, కట్టింగ్ ప్లయర్స్, స్క్రూడ్రైవర్లు వంటి పనిముట్లు మరియు చోరీ చేసిన ఆస్తికి సంబంధించిన పత్రాల వంటి అంశాలు లభించాయి.

నేర విధానం:

పోలీసుల వివరాల ప్రకారం నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై డబ్బుల కోసం చోరీలు చేస్తున్నాడు. సోషల్ మీడియా ప్రభావంతో గత ఏడాది కాలంగా మక్తల్ ప్రాంతంలోని షాపులు, వైన్ షాపులు, తాళం వేసిన ఇళ్లు మొదలైన చోట్లను పగటి సమయంలో ముందస్తుగా రెక్కీ చేసి, రాత్రి సమయంలో గోపంగా చొరబడేవాడు. రాత్రి సమయంలో మంకీ కెప్, గ్లోవ్స్ ధరించి ముఖమ్ముపరిచేలా ముసుగు వేసుకుని ఉంటూ తక్కువ గుర్తింపు పొందే విధంగా జాగ్రత్తలు తీసుకునేవారు. ఎలక్ట్రిక్ కట్టర్, భారీ సుత్తి, కట్టింగ్ ప్లయర్స్ వంటి పనిముట్లతో షట్టర్లు, తాళాలు, తలుపులు పగులగొట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలను చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

బలహీన వర్గాలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతినెల సంక్షేమ వసతి గృహాల నిధులు విడుదల..

మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సన్మాన సభలో

మంత్రి అడ్లూరి..

హైదరాబాద్ : మే 18,(అక్షర కలం న్యూస్):

బలహీన వర్గాలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా కరీంనగర్ వచ్చిన సందర్భంగా కరీంనగర్ లోని ఇందిరా భవన్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆత్మీయ

సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని పోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని లక్ష్మణ్ అన్నారు. మంత్రి వర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా మంత్రులను నియమించడమే ఇందుకు నిదర్శనమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బలహీన వర్గాలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి అడ్లూరి అన్నారు. బీసీలకు దేశంలో ఎక్కడా లేని విధంగా 42 శాతం రిజర్వేషన్లు బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ వసతి గృహాల బిల్లులను తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతినెల రూ. 220కోట్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని మంత్రి అడ్లూరి వివరించారుబలహీన వర్గాల నేతగా బొమ్మ

వెంకన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందారని ఆయన వారసునిగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి రాజకీయాల్లోకి వచ్చి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి రానున్న రోజుల్లో మరిన్ని మంచి పదవులు అలంకరించాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య.

విద్య ద్వారానే సమాజ వికాసం..

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

హైదరాబాద్ : మే 18,(అక్షర కలం న్యూస్):

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మరియు ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడానికి నాణ్యమైన భోజనం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట అల్పాహార పథకం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. విద్యతోనే సమాజ మార్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భావిస్తున్నారని

వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులు చదువులో రాణించి మంచి ఫలితాలు సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో పదవ తరగతిలో 98. 88 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ అధికారులను జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రూ. 8కోట్ల అంచనాతో ప్రతిపాదన లు పంపినట్లు మంత్రి తెలిపారు.జగిత్యాల జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి నగదు పురస్కారాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకిష్టయ్య పల్లి గ్రామంలో అత్త--కోడళ్ల మధ్య జరిగిన వివాదం ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 18)

రామకిష్టయ్య పల్లి గ్రామంలో అత్త--కోడళ్ల మధ్య జరిగిన వివాదం తీవ్ర రూపం దాల్చింది. గ్రామానికి చెందిన అత్త కురువ గడ్డ పొల్ల వెంకటమ్మ తన కోడలు కురువ కృష్ణవేణిని తీవ్రంగా, కొట్టి వేధించారని, ఇంటి తాళం వేసి బయటికి గెంటేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా కోడలు రాత్రి బస చేయడానికి ఇల్లు లేక చాలా ఇబ్బంది పడుతోంది. కోడలు కురువ కృష్ణవేణి భర్త సురేష్‌కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. కుటుంబ భద్రత కోసం తీసుకున్న ఇల్లే ఇప్పుడు అత్త చేత తాళం వేసి వాడకూడదని చెప్పబడడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందికి గురైంది. ఈ విషయం తీవ్ర స్థాయిలో అసహజమని భావించిన కోడలు--కుటుంబ సభ్యులు ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేర పోలీసులు భర్తను ధన్వాడ పిఎస్ కు రావాలని ఆదేశించిన వెంటనే ఆయన ముఖం చాటు వేసి గొర్ల దగ్గరికి వెళ్లిపోయినట్లు సమాచారం.ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఇలాంటి సంఘటనల వల్ల మనుషుల్లో మానవత్వం లోపిస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలి

మహిళల భద్రతపై బీజేపీ కపట నాటకాలకు ఇది నిదర్శనం.

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య.

అక్షర కలం / ఇల్లెందు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరదపై నమోదైన పోక్సో కేసు దేశవ్యాప్తంగా

తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని,తక్షణమే న్యాయస్థానం భగీరథపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.సారయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయం విఠల్ రావు భవన్ లొ ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కె సారయ్య మాట్లాడుతూ మహిళల భద్రత, బాలల రక్షణపై పెద్ద పెద్ద మాటలు మాట్లాడే బీజేపీ నాయకత్వం, మహిళల రక్షణ, సంస్కృతి, నైతికత పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ అసలు ముఖం ఇప్పుడు బయటపడిందన్నారు. ఇప్పుడు తమ ఇంటి ముందుకొచ్చిన ఈ ఆరోపణలపై మౌనం వహించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు .ఒక మైనర్ బాలికకు సంబంధించిన



అత్యంత సున్నితమైన కేసులో కేంద్ర మంత్రివర్యుల కుటుంబ సభ్యుడి పేరు రావడం చాలా తీవ్రమైన విషయమన్నారు . విచారణ పూర్తయ్యే వరకు చట్టపరమైన ప్రక్రియ కొనసాగాలని సిపిఐ స్పష్టం చేస్తూనే, నైతిక బాధ్యతను తప్పించుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటుందని అన్నారు. ప్రతిపక్ష నేతలపై చిన్న ఆరోపణ వచ్చినా రాజీనామాలు డిమాండ్ చేసే బీజేపీ , ఇప్పుడు అదే ప్రమాణాలను తమ నాయకులపై అమలు చేయాలన్నారు . "బేటీ బచావో" అంటూ ప్రచారం చేసే పార్టీ, నిజ జీవితంలో మహిళల బాలికల భద్రత విషయంలో ఎక్కడ నిలబడి ఉందో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బండి సంజయ్ తక్షణమే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, కేసుపై నిష్పాక్షిక, వేగవంతమైన విచారణ జరగాలని, బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించాలని,రాజకీయ ఒత్తిళ్లు లేకుండా చట్టం తన పని తాను చేసుకునేలా చూడాలని, దేశ యువత, మహిళలు, ప్రజాస్వామ్యవాదులు ఈ ఘటనపై గళమెత్తాలని సిపిఐ పార్టీ పిలుపునిస్తోందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఇన్సాఫ్ పట్టణ నాయకులు షేక్ వలి, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతాపం:

ఈతకు వెళ్లిన చిన్నారులు మృతి చెందటం బాధాకరం.

ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు.

చిన్నారుల తల్లిదండ్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ:

హైదరాబాద్ : మే18,(అక్షర కలం న్యూస్):

ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ (మం) పిపడ్ పల్లి పరిధిలోని రామోజీపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు దురదృష్టవశాత్తు వాగులో ఉన్న లోతైన నీటి గుంటలో పడి మృతిచెందిన విషాదం పై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు. చిన్నారుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

తుడుం దెబ్బ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వట్టం ఉపేందర్, రమణాల లక్ష్మయ్య లు ఎన్నిక.

అక్షర కలం / ఇల్లెందు.

హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన తుడుం దెబ్బ ఐక్యత సభకు వట్టం ఉపేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హర గోపాల్, ప్రొఫెసర్ ఈసం నారాయణ,ప్రొఫెసర్ వెంకటనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరై ఆదివాసుల హక్కుల పరిరక్షణ, జరుగుతున్న అన్యాయాలు,భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై ప్రసంగించారు. పలు తీర్మాలను ఆమోదించారు.



అనంతరం జరిగిన తుడుం దెబ్బ జాతీయ సమావేశంలో జాతీయ నాయకులు,రాష్ట్ర, జిల్లా ముఖ్య డెలికేట్ ల ఆమోదం మేరకు తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులుగా వట్టం ఉపేందర్, తుడుందబ్బా జాతీయ ప్రధాన కార్యదర్శిగా రమణాల లక్ష్మయ్య లను ఎన్నుకొన్నారు. అదే సభలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులుగా గోదం గణేష్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కబ్బాక శ్రావణ్ కుమారులను ఎన్నుకున్నారు. తొలుత జరిగిన జాతీయ తుడుం దెబ్బ సమావేశంలో జాతీయ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ నారాయణ, ప్రొఫెసర్ వెంకటనారాయణ లు మాట్లాడుతూ ఆదివాసీలు బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి ఐదవ ఆరో షెడ్యూల్ సాధించుకోవడం జరిగిందన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలోని పాలక ప్రభుత్వాలు ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదన ను దోచుకోవడానికి మల్టీ నేషన్ కంపెనీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండి ఆదివాసీలను అడవి నుండి తరిమి వేస్తున్న పరిస్థితి ఈనాడు చూస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అడవి ప్రాంతాల నుండి ఖనిజ సంపదను పెద్ద పెద్ద బడా భూస్వాములకు మిలియనేర్లకు దారాదత్తం చేసేందుకు అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి ఆదాని,అంబానీ,మల్టీ నేషనల్ కంపెనీలకు ఇవ్వ చూస్తున్నారని వారు అన్నారు. ఈ సభలో చేసిన పలు తీర్మానాలలో కుల గణ

ల లో ఆదివాసులకు ప్రత్యేక రిలీజియన్, మతం కోడు, కాలం కేటాయించాలని, ఏజెన్సీ ప్రాంతాలలో మొబైల్ కోర్టులను పునర్దించాలని, సాదా బైనమా పేరుతో వన్ ఆఫ్ సెవెంటీ చట్టం, పే సా చట్టాలను నిర్వీర్యం చేస్తూ గిరిజనేతరులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలన్నారు. పేసా చట్ట ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోనివసిస్తున్న ఆదివాసీలకు ఖనిజ సంపదపై పూర్తి అధికారం కేటాయించాలని డిమాండ్ చేస్తూ పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించారు. ఈ తుడుం దెబ్బ జాతీయ సభలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మహిళా సంఘ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలుగవద్దు....

- లారీల అన్లోడింగ్ ప్రక్రియ వేగంగా జరగాలి.....
- కొనుగోలు కేంద్రంలో తనిఖీ...
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్....

మెదక్/ కొల్చారం మే 18(అక్షరకలం):-

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరుగుద్దని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఉన్న నాగేంద్ర, మహాదేవ్ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం అన్లోడింగ్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తనిఖీలో తదితరులు పాల్గొన్నారు.

కాలం మారినా చెదరని చెలిమి

మోహులంబి గృహప్రవేశంలో టెన్త్ క్లాస్ మిత్రుల ఆత్మీయ సందడి

చిన్ననాటి జ్ఞాపకాలతో మురిసిన స్నేహబంధం.. నవ్వులు, పలకరింపులతో కళకళలాడిన వేడుక

మహబూబ్ నగర్. మే 17.(అక్షర కలం) ;

పాఠశాల రోజులలో మొదలైన స్నేహం జీవితాంతం నిలిచిపోతుందనే మాటను టెన్త్ క్లాస్ మిత్రబృందం మరోసారి నిజం చేసింది. కాలం గడిచినా.. ఒక్కొక్కరు ఒక్కో దారిలో సాగినా.. చిన్ననాటి చెలిమి మాత్రం ఏమాత్రం చెదరలేదని మోహులంబి నూతన గృహప్రవేశ వేడుక స్పష్టం చేసింది. ఆత్మీయ వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి టెన్త్ క్లాస్ బ్యాచ్‌కు చెందిన మిత్రులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. చాలా రోజుల తర్వాత ఒకేచోట కలుసుకున్న స్నేహితులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. పాఠశాల రోజుల సరదా సంఘటనలు, ఆటపాటలు, తరగతి గదుల మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. మిత్రుల రాకతో మోహులంబి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఫోటోలు దిగుతూ సందడి చేశారు. “చిన్ననాటి స్నేహం ఎంత స్వచ్ఛమో.. అంతే చిరస్థాయిగా ఉంటుంది. స్నేహితుల ఆనంద క్షణాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది” అని మిత్రబృందం సభ్యులు పేర్కొన్నారు. గృహప్రవేశ వేడుకలో మిత్రుల కలయిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోహులంబి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన స్నేహితులు.. కొత్త ఇంటిలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చిన్ననాటి చెలిమి మళ్లీ ఒక్కచోట చేరడంతో గృహప్రవేశ వేడుక ఆప్యాయ అనుబంధాలకు వేదికగా మారింది.

సీనియర్ జర్నలిస్ట్ మావిడాల రాజేష్ ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట మే 18:

సిద్దిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మావిడాలరాజేష్అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి

స్వయంగా వారి నివాసానికి చేరుకొని పరామర్శించారు.ఈ సందర్భంగా రాజేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మావిడాల రాజేష్ త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సేవల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. సమాజ సమస్యలను ప్రజల ముందుకు తీసుకువచ్చే జర్నలిస్టుల సేవలు ఎంతో గొప్పవని, రాజేష్ త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్న అన్నారు.

చూడ చక్కని పర్యాటక ప్రాంతాలకు నెలవు

- ప్రతిభావంతులైన క్రీడాకారులకు పెట్టింది పేరు మెదక్ జిల్లా....
- నేటి నుండి వారం రోజులపాటు జిల్లా మండల స్థాయిలలో యువజన క్రీడా, మరియు పర్యాటక వారోత్సవాలు విజయవంతం చేయాలి.....
- వ్యాయామాలతో...శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం....
- మానసిక ప్రశాంతత, ఆరోగ్యం,ఓర్పు, సహనం పెంపు....
- 18 నుండి 23 వరకు ఘనంగా యువజన క్రీడా మరియు పర్యాటక వారోత్సవాలు....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...

మెదక్/ కొల్చారం మే18(అక్షరకలం):-

99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... యువజన, క్రీడల మరియు పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో మెదక్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్‌చంద్ స్టేడియం వరకు నిర్వహించిన 5కే రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ధ్యాన్‌చంద్ చౌరస్తా వరకు సాగిన ఈ రన్ అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థానిక పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడానికి క్రీడా మరియు పర్యాటక వారోత్సవాలను జిల్లా మండల స్థాయిలలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మెదక్ జిల్లాలో చూడ చక్కని పర్యాటక ప్రాంతాలకు నెలవుగా. టూరిజం స్పాట్ గా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల సహకారంతో జిల్లా పాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యంగా యువత దైనందిక జీవితంలో మానసిక, శారీరక, ఆరోగ్యానికి, పరిరక్షణకై అందరుపాటుపడాలనిపిలుపునిచ్చారు.ప్రతీ రోజూ వాకింగ్, రన్నింగ్ ప్రక్రియ మన శారీరక ఓర్పును, మానసిక దృఢత్వాన్ని పరీక్షించే ఒక గొప్ప క్రీడాంశమని తెలిపారు. స్ట్రాటజీ, వేగం, ఎనర్జీని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు మనకు చాలా ఉపయోగమని అలాగే మనలో క్రమశిక్షణ, ఓర్పును పెంపొందుతాయాన్నారు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ భారతదేశ శక్తివంతమైన దేశంగా ఉన్నదని విస్తీర్ణంలో ఖనిజ సంపద, అడవి సంపద తో పోలిస్తే వీటికి భిన్నంగా ప్రపంచంలో భారత దేశంలో యువశక్తి అత్యధికంగా కలదని యువత అధిక సంఖ్యలో ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు మెదక్ పట్టణంలో ఏ ర్యాలీ

చేపట్టిన యువశక్తిని చాటాలన్నారు.ప్రతిరోజు యువత వ్యాయామాన్ని అలవర్చుకుని శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటూ పెద్దలను గౌరవిస్తూ నేటి యువతే రేపటి భారీ భారత పౌరులు అనే నినాదంతో సమాజంలో ఉన్నత స్థానాలలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ ఇంత ఘనంగా 5 కె రన్ కార్యక్రమం నిర్వహించినందుకు యువజన క్రీడల నిర్వహణ శాఖ యంత్రాంగాన్ని అభినందించారు. యువత జట్టుగా క్రీడలలో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందడంతో పాటు ఈర్ష్య దేశాలను పక్కనపెట్టి క్రమశిక్షణ గల జీవనశైలి వారికి అలవరుతుందని క్రీడాకారులకు నెలవు అనే నినాదంతో క్రీడాకారులకు క్రీడలలో తర్ఫీదునిస్తూ మండల జిల్లా రాష్ట్రస్థాయిలలో మెదక్ జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారంటే దానికి నిదర్శనం వ్యాయామ ఉపాధ్యాయులేనని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మధు సూదన్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, చంద్రమోహన్, వినోద్, మనోహర్, దేవేందర్ రెడ్డి. యన్.సి.సి. క్యాడెట్స్, క్రీడాకారులు యువకులు సుమారు 300 లకు పైగా పాల్గొన్నారు.

సామాన్య ప్రజలపై పెనుబారం

అక్షర కలం సిద్దిపేట మే 18:

పెట్రల్, డీజీల్ ధరలు తగ్గించాలి.బహుజన్ లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ డిమాండ్.పెంచిన పెట్రల్, మరియు డీజీల్ ధరలు తగ్గించాలని బహుజన లెఫ్ట్ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్స్ అయిపోగానే ప్రజలపై భారాలు మోపడం అలవాటుగా మారిందన్నారు.ఎలక్షన్ టైములో చమురు కంపెనీలకు రోజుకు 17వేల కోట్లు చొప్పున పది రోజులకు దాదాపు లక్ష కోట్లు ఖర్చుపెట్టి ధరలు పెరగకుండా నియంత్రించి ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండ జాగ్రత్త పడిందని, ఎలక్షన్ అయిపోయి, ఫలితాలు రాగానే, ఆ భారాన్ని ప్రజలపై మోపడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికే పనులు లేక, ఉపాధి అవకాశాలు, లేక ప్రజలు, కార్మికులు ఇబ్బంది పడుతుంటే పెట్రల్, డీజీల్ ధరల పెంపు వారిని మరింత ఇబ్బందిలోకి నెట్టేసినట్టు అయిందాన్నారు.కావున ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వంపైన బహుజన లెఫ్ట్ పార్టీ సిద్ధిపేట జిల్లా కమిటీగపోరాటాలునిర్వహిస్తామనిహెచ్చరించారు.ఈకార్యక్రమంలో పార్టీ 14వ వార్డ్ ఇంచార్జీ శివరాత్రి శ్రీనివాస్ నాయకులు కడవేర్గు శ్రీహరి,ర్యాకం మహేష్ పాల్గొన్నారు.

పసుపులకు మంత్రి వాకిటి శ్రీహరి సందర్శన ;

- గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం హామీ ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 18)

నారాయణపేట, మరికల్: రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం నారాయణపేట జిల్లా, మరికల్ మండలంలోని పసుపుల గ్రామంలో జరిగిన శుభకార్యంలో పాల్గొని స్థానికుల తో కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జె. నర్మదా (రవికుమార్ గౌడ్) మంత్రి ఆయన భార్య మంత్రిని పూలమాలలతో మర్యాదపూర్వకంగా స్వాగతించి ఉత్సాహంగా ఆహ్వానించారు. స్వాగతానంతరం సర్పంచ్ దంపతులు మంత్రి ముందు పసుపుల గ్రామంలోని ప్రధాన సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, పంచాయతీ కార్యాలయం సమర్థత, పానీపు సరఫరా సమస్యలు, రహదారుల మరమ్మత్తులు వంటి అభివృద్ధి అవసరాలను వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలోని లోపాలు, పొరుగువారితో కలిసిన సార్వజనిక రహదారి స్థితి, మరియు పాఠశాల/ఆరోగ్య కేంద్రాల మెరుగుదల అంశాలు ప్రధానంగా చర్చించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సర్పంచ్ నిర్వహించిన విషయాలను గమనించానని, అవే సమస్యలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అవసరమైతే సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సాంకేతిక, ఆర్థిక మద్దతు ఇచ్చేలా చూస్తానని, వేగవంతమైన పరిష్కారం కోసం జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మదా రవికుమార్ గౌడ్, గ్రామ పంచాయతీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామవాసులు పాల్గొన్నారు. స్థానికులు మంత్రి హాజరుతో గ్రామ అభివృద్ధికి కొత్త దశ ప్రారంభమవుతుందని ఆశ వ్యక్తం చేశారు.

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజా వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూర్ మండలం మర్లపాడు

గ్రామంలోని స్టేట్ పంచాయత్ రాజ్ చాంబెర్ ఫార్మర్ డైరెక్టర్ భీం రెడ్డి పుల్లా రెడ్డి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎం. అంజయ్య ఇంటి వరకు సిసి డ్రైయిన్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయత్ రాజ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజెర్ల మండలం రాజ్యతండా కు చెందిన టి.సునీత, బి.కృష్ణ, సత్యనాగేంద్ర ముగ్గురు కలిపి గుండ్రాతిమడుగు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 46/ఊ/2/1/2 లో కొంత భూమి ఉందని, వీటి మార్కెట్ విలువ అధికంగా ఉందని దీనినీ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీమ్ టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నప్పుడు టర్మినేషన్ పద్ధతిలో విధుల నుండి తొలగించారని తిరిగి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంఅండ్ హెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955